RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 154 | జులై 05 ఆదివారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 154 | July 05 Sunday2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి.. అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దిశానిర్దేశం 2

# యుద్ధ వేళ ఇంధన సంక్షోభాన్ని సమర్థంగా అధిగమించాం

**ప్రధాని నరేంద్ర మోడీ**



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం వల్ల ప్రపంచవ్యాప్తంగా తలెత్తిన చమురు సంక్షోభాన్ని భారత్ అత్యంత సమర్థంగా ఎదుర్కొందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. ఈ క్లిష్ట సమయంలో దేశంలో ఇంధన కొరత వస్తుందంటూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించేందుకు కొన్ని శక్తులు రాజకీయ కుట్రలు చేశాయని, అయితే వారి ప్రయత్నాలు ఫలించలేదని ఆయన మండిపడ్డారు. శనివారం రాజస్థాన్‌లోని బాలోత్రా జిల్లా పచ్‌ద్రాలో దేశంలోనే మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ సమగ్ర రిఫైనరీ–పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ప్రధాని ప్రారంభించారు. దీనితో పాటు జైపూర్ మెట్రో రెండో దశ, రైల్వే లైన్ల డబ్లింగ్, జాతీయ రహదారులు, బికానేర్ సోలార్ పార్కులు, విద్యుత్ ప్రసార ప్రాజెక్టులతో కలిపి మొత్తం రూ.1.06 లక్షల కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. పశ్చిమాసియా యుద్ధం కారణంగా అంతర్జాతీయ చమురు మార్కెట్ తీవ్రంగా ప్రభావితమైందని గుర్తుచేశారు. ముడి చమురు ధర బ్యారెల్‌కు 70 డాలర్ల నుంచి ఏకంగా 120 డాలర్లకు చేరినప్పటికీ, దేశంలో ఎక్కడా ఇంధన సరఫరా ఆగకుండా కేంద్రం చర్యలు తీసుకుందని చెప్పారు. అంతర్జాతీయంగా ధరలు పెరిగిన ఏప్రిల్–జూన్ కాలంలో ప్రభుత్వ చమురు సంస్థలు రూ.75 వేల కోట్ల నష్టాన్ని భరించాయని, ప్రజలపై భారం పడకుండా లీటరుకు రూ.10 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని కూడా తగ్గించామని వివరించారు. ప్రపంచంలోని కొన్ని దేశాలు చమురు ధరలను 40–50 శాతం పెంచి, రేషన్ పద్ధతిని అమలు చేసినా.. భారత్‌లో మాత్రం ఒక్క రోజు కూడా ఇంధన కొరత రాలేదని ధీమా వ్యక్తం చేశారు. గతంలో భారత్ కేవలం 25–26 దేశాల నుంచే చమురు దిగుమతి చేసుకునేదని, అయితే యుద్ధ సమయంలో దౌత్యపరమైన వ్యూహాలతో ఆ సంఖ్యను 40కి పైగా దేశాలకు విస్తరించినట్లు ప్రధాని వెల్లడించారు. దేశ ప్రయోజనాలు, ప్రజల

➤ మిగతా 2వ పేజిలో..

# మొక్క ఇవాళ మహావృక్షమైంది

**సీఎం రేవంత్ రెడ్డి భావోద్వేగం**



**మిడ్జిల్ జనసంఘర్షణ**

రాజకీయాల్లో తన తొలి అడుగులకు ఆసరాగా నిలిచిన మిడ్జిల్ మండల ప్రజలు ఆనాడు నాటిన మొక్క ఇవాళ మహా వృక్షమై, రాష్ట్ర ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించిందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి భావోద్వేగంతో అన్నారు. తన 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానం పూర్తయిన సందర్భంగా నాగర్‌కర్నూల్ (గతంలో మహబూబ్‌నగర్) జిల్లా మిడ్జిల్‌లో శనివారం నిర్వహించిన 'రాజకీయ కృతజ్ఞతా సభ'లో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2006 జూలై 4న స్వతంత్ర జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన తనను, ఈ నియోజకవర్గానికి చెందని వాడైనప్పటికీ మిడ్జిల్ ప్రజలు నమ్మి, భుజాలకెత్తుకుని గెలిపించారని గుర్తుచేసుకున్నారు. ఆనాడు పాలమూరు ప్రజలు తనపై ఉంచిన నమ్మకమే ఇవాళ ఈ స్థాయికి చేర్చిందన్నారు. పాలమూరు బిడ్డలు పార పట్టడమే కాదు.. సమర్థవంతంగా పాలన కూడా చేయగలరని నిరూపించామని

➤ మిగతా 2వ పేజిలో..

# జూలై 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు..

**కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడి**



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

భారత పార్లమెంట్ వర్షాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారైంది. ఈ ఏడాది జూలై 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఈ ఉభయ సభల సమావేశాలు ఆగస్టు 13 వరకు కొనసాగనున్నట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనల మేరకు 2026 వర్షాకాల సమావేశాల నిర్వహణకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన కీలక అంశాలపై అర్థవంతమైన సంవాదాలు, సమగ్ర చర్చలు జరిపి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునేందుకు ఈ విడత సమావేశాలు వేదిక కానున్నాయని ప్రభుత్వం తెలిపింది. స్వాతంత్ర్య దినోత్సవ

➤ మిగతా 2వ పేజిలో..

# అయోధ్య ఆలయ విరాళాల లెక్కింపులో కఠిన నిబంధనలు..

**జేబులు లేని దుస్తులు, సీసీటీవీల నిఘా!**

**అయోధ్య జనసంఘర్షణ**

అయోధ్య రామమందిరంలో విరాళాల చోరీ కలకలం సృష్టించిన నేపథ్యంలో, శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అప్రమత్తమైంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు విరాళాల లెక్కింపు ప్రక్రియలో సమూల మార్పులు చేస్తూ అత్యంత కఠినమైన నిబంధనలను అమల్లోకి తెచ్చింది. ప్రత్యేక విచారణ బృందం (సిట్) ఇచ్చిన కీలక సూచనల మేరకు ఈ సరికొత్త భద్రతా మార్గదర్శకాలను ట్రస్ట్ ఖరారు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం.. కానుకలు, విరాళాలను లెక్కించే

➤ మిగతా 2వ పేజిలో..



# ఉల్లి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త..

**కనీస మద్దతు ధర 13 శాతం పెంపు!**



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

దేశంలోని ఉల్లి సాగు చేసే రైతులకు కేంద్ర ప్రభుత్వం పెద్ద ఊరటనిచ్చింది. ఉల్లి కనీస మద్దతు ధరను (మీప్రా) 13 శాతం మేర పెంచుతూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది.

➤ మిగతా 2వ పేజిలో..

# ప్రజా సంక్షేమమే ఆయన లక్ష్యం

**సీఎం రేవంత్ రెడ్డిది పెద్ద మనసు..డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్ జనసంఘర్షణ**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిజమైన ప్రజానాయకుడని, నిరంతరం పేదల సంక్షేమం కోసమే పరితపించే ఉదాత్తమైన ఆశయాలు, పెద్ద మనసు ఆయన సొంతమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కొనియాడారు. రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా మిడ్జిల్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రెండు దశాబ్దాల క్రితం తనను జడ్పీటీసీగా ఆదరించి గెలిపించిన ఈ ప్రాంత ప్రజలను మరువకుండా, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా కృతజ్ఞతలు చెప్పుకోవడానికి

➤ మిగతా 2వ పేజిలో..

# మొక్క ఇవాళ మహావృక్షమైంది

**మొదటిపేజీ తరువాయి..** చెప్పారు. హైదరాబాద్ రాష్ట్ర తొలి సీఎం బూర్గుల రామకృష్ణారావు, కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి వంటి ఎందరో మహానుభావులను అందించిన పాలమూరు మట్టికి తానెప్పుడూ రుణపడి ఉంటానన్నారు. గతంలో చీకటి (డార్క్) మండలంగా ఉన్న మిడ్జిల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యతను తాను తీసుకుంటున్నానని, ఈ మండలాన్ని దత్తత తీసుకోవాల్సిందిగా వేదికపై ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కోరుతున్నట్లు సీఎం ప్రకటించారు. అలాగే ఆనాడు తనపై పోటీ చేసిన రబ్బానీకి త్వరలోనే ప్రభుత్వ పదవి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇదే వేదికపై నుంచి గత బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ కుటుంబంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని రూ.70 వేల కోట్ల అప్పుల నుంచి ఏకంగా రూ.8.50 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని మండిపడ్డారు. గత పాలకుల హయాంలో పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం వంటి హామీలు ఏమైనా నెరవేరాయా అని ప్రజలను ప్రశ్నించారు. ఇసుక దోపిడీని అడ్డుకున్న నేరెళ్ల దళితులను లారీలతో తొక్కించిన ఘోర చరిత్ర వారిదని దుయ్యబట్టారు. పదేళ్ల పాటు కేసీఆర్ కుటుంబానికి, వారి బంధువులకు తప్ప పేదలకు ఎలాంటి పదవులు, ఉద్యోగాలు రాలేదన్నారు. తెలంగాణ కోసం పోరాడిన ప్రజా గాయకుడు గద్దరన్నను దొరల గడీల ముందు గంటల తరబడి నిలబెట్టి అవమానించారని ఆరోపించారు. కేసీఆర్‌కు గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్, కేటీఆర్, కవిత, హరీశ్‌రావులకు వేల కోట్ల విలువైన ఆస్తులు, ఫామ్‌హౌస్‌లు ఎక్కడి నుంచి వచ్చాయని ఆయన ప్రశ్నించారు. పేదల మధ్య పెరిగినందున తనకు వారి కష్టాలు తెలుసని, అందుకే తమ ప్రభుత్వం గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తూ, దేశంలోనే తొలిసారిగా సమగ్ర కులగణన చేపట్టి దేశానికే దిక్సూచిగా నిలిచిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఎంపీ మల్లు రవి, సీనియర్ నేత జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూలై 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు..

**మొదటిపేజీ తరువాయి..** వేడుకలకు ముందే ముగియనున్న ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టేందుకు ఎన్డీఏ ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ముఖ్యంగా లోక్‌సభతో పాటు రాష్ట్రాల అసెంబ్లీ స్థానాల సంఖ్యను 50 శాతం పెంచే ప్రతిపాదనతో కూడిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుతో పాటు, మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి చారిత్రాత్మక సవరణ బిల్లులను ప్రభుత్వం సభ ముందుకు తీసుకువచ్చే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. వీటితో పాటు దేశ ఆర్థిక వ్యవస్థ, జాతీయ భద్రత, ప్రజా సంక్షేమం, వివిధ సంస్కరణలు మరియు అభివృద్ధి కార్యక్రమాలపై ఉభయ సభల్లో విస్తృతంగా చర్చలు జరగనున్నాయి. మరోవైపు కేంద్ర ప్రభుత్వాన్ని వివిధ ప్రజా సమస్యలపై నిలదీసేందుకు ప్రతిపక్ష పార్టీలు వ్యూహాలు ప్రతివ్యూహాలతో సిద్ధమవుతున్నాయి. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం, అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగంపై వస్తున్న ఆరోపణలు, నిరంతరం పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు, ద్రవ్యోల్బణం, దేశంలో వేధిస్తోన్న నిరుద్యోగ సమస్యల వంటి అంశాలను సభలో లేవనెత్తి కేంద్రాన్ని ఇరుకున పెట్టాలని విపక్షాలు భావిస్తున్నాయి. దీంతో పాటు పలు రాష్ట్రాలకు సంబంధించిన స్థానిక సమస్యలు, ఇటీవలి అంతర్జాతీయ పరిణామాలపై కూడా చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. అటు ప్రభుత్వం తన అజెండాతో, ఇటు ప్రతిపక్షాలు ప్రజా సమస్యలతో సభకు వస్తుండటంతో ఈసారి వర్షాకాల సమావేశాలు అత్యంత ఉత్కంఠభరితంగా, వేడిగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి.

## రొయ్యల సాగులో 'వైట్ గట్' వ్యాధి

### అధికారులను అప్రమత్తం చేసిన అచ్చన్నాయుడు

**అమరావతి, జూలై4(ఆర్ఎన్ఎ):** రాష్ట్రంలో రొయ్యల సాగులో 'వైట్ గట్' వ్యాధి లక్షణాలపై మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను అప్రమత్తం చేశారు. వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో విస్తృత పర్యవేక్షణ చేపట్టాలని, అవసరమైన నివారణ చర్యలను వెంటనే అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు మత్స్యశాఖ అధికారులు సంబంధిత ప్రాంతాల్లో పరిస్థితిని పరిశీలిస్తున్నారు. మహదేవిపట్నంలోని ప్రభావిత రొయ్యల చెరువును అధికారులు సందర్శించి పరిస్థితిని అంచనా వేశారు. అక్కడి నుంచి నీరు, రొయ్యలు, ఫీడ్, ఫీకల్ నమూనాలను సేకరించి పరీక్షల కోసం ప్రయోగశాలలకు పంపించారు. రొయ్యల నమూనాలను కైకలూరు ప్రయోగశాలకు, నీటి నాణ్యత పరీక్షల
కోసం భీమవరం ప్రయోగశాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు. పరీక్షల ఫలితాల ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అలాగే సమస్యపై సమగ్ర అధ్యయనం కోసం ఫిషరీస్ యూనివర్సిటీ వంటి సంబంధిత సంస్థలతో సమన్వయం చేసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. శాస్త్రీయ సూచనల మేరకు వ్యాధి నియంత్రణ చర్యలను వేగవంతం చేయాలని సూచించారు.

# ప్రజా సంక్షేమమే ఆయన లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..** స్వయంగా ఇక్కడికి రావడం రేవంత్ రెడ్డి ఉన్నత సంస్కారానికి, నైతికతకు నిదర్శనమని ప్రశంసించారు. రేవంత్‌ను అత్యంత దగ్గరగా చూసిన వ్యక్తిగా.. ఆయనలో ప్రజలకు సేవ చేయాలనే బలమైన తపన, నిరుపేదలను ఆదుకోవాలనే ఆకాంక్ష నిరంతరం కనిపిస్తుంటాయని చెప్పారు. కేవలం అధికారుల సలహాలకే పరిమితం కాకుండా, పేదోడి కష్టాలు స్వయంగా తెలిసిన నాయకుడిగా రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో అద్భుతమైన ప్రజాపాలన అందిస్తున్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రకృతి కూడా ఆశీర్వదించేంత మంచి సంకల్పంతో ఈ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్రంలో ఆకలి లేని సమాజమే లక్ష్యంగా కోటి పదిహేను లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు. అలాగే 27 లక్షల మంది విద్యార్థులకు పాఠశాలల్లో పౌష్టికాహారం అందించడం ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధతను చాటుతోందని వివరించారు. నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడంతో పాటు, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం అక్కాచెల్లెమ్మలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ ప్రజా సంక్షేమమే అజెండాగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. గత పాలకుల హయాంలో నిరంతరం భయంతో బతికిన తెలంగాణ ప్రజలకు, నేడు నిజమైన స్వేచ్ఛా స్వతంత్ర జీవనాన్ని ప్రసాదించిన ధీశాలి రేవంత్ రెడ్డి అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

## ఉల్లి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త..

**మొదటిపేజీ తరువాయి..** ఈ తాజా పెంపుతో క్వింటాల్ ఉల్లి ధర రూ.1,875 నుండి రూ.2,125కు పెరిగింది. ప్రభుత్వ ఉల్లి సేకరణను మరింత వేగవంతం చేయడంతో పాటు, రైతులకు సరైన లాభం చేకూర్చాలనే ఉద్దేశంతో తీసుకున్న ఈ నిర్ణయం తక్షణమే అమలులోకి వస్తుందని అధికారులు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ సీజన్‌లో కేంద్ర ప్రభుత్వం ఉల్లి మద్దతు ధరను పెంచడం ఇది మొదటిసారేమీ కాదు. బఫర్ స్టాక్ (నిల్వలు) సేకరణ ఆశించిన స్థాయిలో వేగంగా సాగకపోవడంతో కేంద్రం గతంలోనూ పలుమార్లు ధరలను సవరించింది. జాతీయ మీడియా నివేదికల ప్రకారం, జూన్ 1వ తేదీ నాటికి ప్రభుత్వం కేవలం 2 వేల టన్నుల ఉల్లిని మాత్రమే సేకరించగలిగింది. ఈ మందకొడితనాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం దశలవారీగా ధరలను పెంచుతూ వచ్చింది. మే 22న కిలో ఉల్లి ధరను రూ.12.70 నుండి రూ.15.80కి పెంచిన కేంద్రం, ఆ తర్వాత జూన్ 13న దానిని రూ.16.50కి పెంచింది. అనంతరం జూన్ 20 నాటికి కిలో ధరను రూ.18.75కు పెంచిన ప్రభుత్వం, తాజాగా దాన్ని మరింత పెంచుతూ క్వింటాల్‌కు రూ.2,125 (అంటే కిలోకు రూ.21.25) గా ఖరారు చేసింది. కాగా, వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం 2025-26 ఆర్థిక సంవత్సరంలో దేశంలో ఉల్లి ఉత్పత్తి 307.33 లక్షల టన్నులకు చేరుకోవచ్చని తెలుస్తోంది. గత ఏడాది (2024-25) లో దేశవ్యాప్తంగా 307.67 లక్షల టన్నుల ఉల్లిపాయల సేకరణ జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

## యుద్ధ వేళ ఇంధన సంక్షోభాన్ని సమర్థంగా అధిగమించాం

**మొదటిపేజీ తరువాయి..** సంక్షేమమే తమకు మొదటి ప్రాధాన్యమని దీని ద్వారా ప్రపంచానికి చాటిచెప్పామన్నారు. అలాగే దేశానికి అవసరమైన ఎల్పీజీ (గ్రా+) సరఫరాలో 90 శాతం హార్ముజ్ జలసంధి మార్గం ద్వారానే వచ్చేదని, యుద్ధం వల్ల అక్కడ ఇబ్బందులు తలెత్తినప్పుడు కేవలం ఏడు రోజుల్లోనే దేశీయ ఎల్పీజీ ఉత్పత్తిని 35 వేల మెట్రిక్ టన్నుల నుంచి 54 వేల మెట్రిక్ టన్నులకు పెంచగలిగామని తెలిపారు. మార్కెట్ అంచనాల ప్రకారం వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.2,000 వరకు వెళ్లే పరిస్థితి ఉన్నా, ప్రభుత్వం రూ.950 లోపే అందిస్తోందని, దేశవ్యాప్తంగా 11 లక్షల కుటుంబాలకు పైప్డ్ సహజ వాయువు కనెక్షన్లను కూడా వేగంగా విస్తరించామని చెప్పారు. ఇక తాజాగా ప్రారంభమైన పచ్‌ద్రా రిఫైనరీతో ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద రిఫైనింగ్ దేశంగా భారత్ మరింత బలోపేతం కానుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏటా 2.4 మిలియన్ మెట్రిక్ టన్నుల పెట్రోకెమికల్ ఉత్పత్తి సామర్థ్యం గల ఈ ప్రాజెక్ట్.. దేశ ఇంధన భద్రతను పెంచడంతో పాటు ఈ రంగంలో స్వయంసమృద్ధి సాధించడానికి మరియు వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఎంతగానో దోహదపడుతుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

# అయోధ్య ఆలయ విరాళాల లెక్కింపులో కఠిన నిబంధనలు..

**మొదటిపేజీ తరువాయి..** హాల్‌లోకి సిబ్బంది వెళ్లేముందు రెండు అంచెల కఠినమైన భద్రతా తనిఖీలు (సెక్యూరిటీ స్క్రీనింగ్) నిర్వహిస్తారు. కౌంటింగ్ సమయంలో సిబ్బంది తమ వెంట మొబైల్ ఫోన్లు, కెమెరాలు, బ్యాగులు లేదా ఇతర వ్యక్తిగత వస్తువులను తీసుకెళ్లడంపై పూర్తిస్థాయిలో నిషేధం విధించారు. అలాగే, గతంలో లాగా బల్లలు, కుర్చీల వద్ద కాకుండా, ఇకపై సిబ్బంది అంతా నేలపై కూర్చొని మాత్రమే విరాళాలను లెక్కించాల్సి ఉంటుంది. దొంగతనాలకు ఆస్కారం లేకుండా సిబ్బంది కోసం ప్రత్యేక డ్రెస్ కోడ్‌ను కూడా నిర్దేశించారు. నగదు లేదా విలువైన వస్తువులను దాచుకోవడానికి వీల్లేకుండా జేబులు లేని ముదురు నీలం రంగు (డార్క్ బ్లూ) యూనిఫాంను సిబ్బందికి తప్పనిసరి చేశారు. మరోవైపు, విరాళాల లెక్కింపు జరిగే హాలును 24 గంటల పాటు నిరంతరం సీసీటీవీ కెమెరాల నిఘాలో ఉంచనున్నారు. గతంలో జరిగినట్లుగా నిఘా ఫుటేజ్ డిలీట్ కాకుండా ఉండేందుకు డేటా స్టోరేజ్ గడువును కూడా పెంచారు. కాగా, ఈ విరాళాల చోరీ కేసు దర్యాప్తును వేగవంతం చేసిన సిట్ అధికారులు.. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఖాతాలపై సమగ్ర ఆడిట్ నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా గత ఐదేళ్ల కాలంలో ఆలయ నిర్మాణానికి అయిన ఖర్చులు, వచ్చిన విరాళాలు, నిధులను పూర్తిగా సమీక్షించనున్నారు. ఆలయంలో దొంగిలించిన బంగారు ఆభరణాలను ఎవరూ గుర్తుపట్టకుండా ఉండేందుకు నిందితులు వాటిని కరిగించి, బంగారు బిస్కెట్లుగా మార్చి ఉంటారని అధికారులు బలంగా అనుమానిస్తున్నారు.

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి.. అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దిశానిర్దేశం

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో వేగం పెంచాలని, ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా యంత్రాంగం అంతా సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో శనివారం క్యూర్ (ఘఖ=జు) పరిధిలో చేపట్టబోయే అఫర్డబుల్ ఎల్ఐజీ (గా×+) అర్బన్ హౌసింగ్ స్కీమ్, అలాగే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణంపై ఆయన ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు పేదల సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతంగా సాగుతూ దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో పట్టణ ప్రాంత పేదల కోసం క్యూర్ పరిధిలో నిర్మించబోయే అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టును కూడా ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేశారు.

పట్టణ ప్రాంతాల్లోని పేదల జీవనోపాధికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా, నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని వారు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు వీలైనంత సమీపంలోనే ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. ఈ లక్ష్య సాధన కోసం రెవెన్యూ, హౌసింగ్ విభాగాలు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఇప్పటికే ఎంపిక చేసిన స్థలాలను త్వరితగతిన ఆధీనంలోకి (పొజిషన్) తీసుకుని నిర్మాణ పనులకు అవసరమైన కార్యాచరణను వేగవంతం చేయాలని, ఇంకా కొన్ని నియోజకవర్గాలలో పెండింగ్‌లో ఉన్న స్థలాల గుర్తింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. క్యూర్ పరిధిలోని 26 నియోజకవర్గాలలో ప్రతి నియోజకవర్గానికి తొలి విడత కింద 500 ఇళ్ల చొప్పున నిర్మిస్తున్నామని, వీటికి సంబంధించిన టెండర్ల ప్రక్రియను వీలైనంత త్వరగా ఖరారు చేస్తామని మంత్రి వెల్లడించారు.


మరోవైపు, రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్ శాఖలకు ఆధునిక వసతులతో కూడిన శాశ్వత భవనాలను నిర్మించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా 10 ఆర్డీవో, 107 తహశీల్దార్ కార్యాలయాలతో పాటు స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖకు సంబంధించి 2 డీఐజీ, 4 జిల్లా సబ్ రిజిస్ట్రార్, 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు కొత్త భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ భవనాలన్నీ ఒకే విధమైన ఆకర్షణీయమైన నమూనాలో (డిజైన్),

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక


# పంట మార్పిడి, ఆయిల్ పామ్ పంటల సాగును ప్రోత్సహించాలి

- కాలానుగుణ వ్యాధులు వ్యాపించకుండా తగు చర్యలు తీసుకోవాలి.
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు.







ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 4 (జన సంఘర్షణ)

పంట మార్పిడి విధానాలు, ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం పెంచేలా రైతులను అధికారులు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. సీఎస్ సంజయ్ జాజు శనివారం హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు అధికారులతో వ్యవసాయ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 2026 - 27 సంవత్సరానికి 85 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించామన్నారు. దీనికి అనుగుణంగా జిల్లాలలో అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. పంట మార్పిడి విధానాలను అవలంబించాలన్నారు. కూరగాయల సాగు వైపు దృష్టి సారించాలని వివరించారు. సూక్ష్మ సేద్య పద్ధతులు రైతులు పాటించేలా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. యూరియా, డిఎపి, ఇతర కాంప్లెక్స్ ఎరువులన్నీ రైతులకు సరిపడినన్ని అందించాలన్నారు. ఎరువులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు స్వయంగా ఈ అంశంపై పటిష్ట నిఘా ఉంచాలని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను సమీక్షించారు. దేశంలోనే ఫార్మర్ రిజిస్ట్రీలో తెలంగాణ రాష్ట్రం 71.45 శాతం తో మొదటి స్థానంలో ఉందని అన్నారు.వర్షాకాలం కాలానుగుణ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టరేట్లోని సమావేశం మందిరం నుంచి ఈవీసీ లో అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మండలాల వారిగా లక్ష్యాలను చేరుకునేందుకు ప్రణాళికలను అమలుపరుస్తున్నామని చెప్పారు. రైతుల అవసరాల మేరకు యూరియాను అందిస్తామన్నారు.యూరియా పక్కదారి పట్టకుండా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు. కాలానుగుణ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. స్వయంగా ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేశామని, వైద్య శాఖ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పారిశుద్ధ్య కార్యక్రమాలను విస్తృతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్, వ్యవసాయ అధికారి దేవకుమార్, పంచాయతీ అధికారి యాదయ్య, డిపి ఆర్ వో రామచంద్ర రాజు, జిల్లా వైద్యాధికారి జ్ఞానేశ్వర్, ఇంటర్ విద్యాధికారి మాధవి, జిల్లా విద్యాధికారి రాజు, డిసిహెచ్ శివదయాల్, ఉద్యాన వన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్య భద్రత మన అందరి కర్తవ్యం

- సంక్షేమ పాఠశాలలో వసతిగృహాలు స్వచ్ఛతకు నిలయాలుగా మారాలి.
- అదనపు కలెక్టర్ నగేష్.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 4 (జన సంఘర్షణ)

శనివారం అదనపు కలెక్టర్ ఛాంబర్లో జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతి, ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ), పరిశుభ్రత, తాగునీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్య పరిరక్షణ అధికారుల తనిఖీలపై తదితర అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని సంక్షేమ పాఠశాలలు వసతి గృహాల తనిఖీలలో ప్రభుత్వం సూచించిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం తప్పనిసరిగా అందించాలని సూచించారు. వంటశాలలు, డైనింగ్ హాళ్లు, స్టోర్ రూములు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, వంటకు ఉపయోగించే ఆహార పదార్థాల నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, హాస్టల్ గదుల్లో తగిన వసతులు కల్పించాలని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ ఆహార తయారీ, నిల్వ, పంపిణీ ప్రక్రియల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లను ప్రత్యేక అధికారులు క్రమం తప్పకుండా సందర్శించి వసతి, ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రత అంశాలను పరిశీలించి నివేదికలు సమర్పించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం విషయంలో అత్యంత ప్రాధాన్యతతో పనిచేయాలని సంబంధిత అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, డిపిఓ యాదయ్య, డీఈవో రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గణేష్ వర్ జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల ప్రతినిధులు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కొమరారంలో అరుణోదయ నేత పరకాల నాగన్న సంతాప సభ

- రాజ్యంపై పాటతో యుద్ధం చేసిన వీరుడు నాగన్న: న్యూడెమోక్రసీ నాయకులు



ఇల్లందు జూలై 04 (జన సంఘర్షణ)

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కామ్రేడ్ పరకాల నాగన్నకు న్యూడెమోక్రసీ కొమరారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా గ్రామంలో సంతాప సభను నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు పలికారు. గుగులోత్ బిచ్చన్న అధ్యక్షతన ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సంతాప సభలో న్యూడెమోక్రసీ కొమరారం గ్రామ కార్యదర్శి కామ్రేడ్ మూడు మాలు, మండల నాయకుడు జోగా కృష్ణ, రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ మోతిలాల్ ముఖ్య వక్తలుగా మాట్లాడారు. కామ్రేడ్ నాగన్న విప్లవ ఉద్యమంలో అమరులైన వీరుల వీరగాథలను, సారా వ్యతిరేక పోరాటాలను తన పాటల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారని వారు కొనియాడారు. 'దున్నేవానికే భూమి' నినాదంతో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, కార్మిక, యువత, మహిళా, రైతాంగ సమస్యలపై ఆయన అనేక అద్భుతమైన విప్లవ గీతాలను ఆలపించారని గుర్తుచేశారు. పరకాల నాగన్న ప్రజా సమస్యలపై స్పందిస్తూ ఎన్నో సినిమాలకు కూడా పాటలు రచించారని వక్తలు తెలిపారు. గతంలో పాలక వర్గాలు, రాజ్యం ఆయనను అనేక చిత్రహింసలకు గురిచేసినప్పటికీ, వాటన్నింటినీ ఎదుర్కొని రాజ్యంపై తన పాటలనే ఆయుధాలుగా చేసుకుని యుద్ధం చేసిన ధీశాలి నాగన్న అని కొనియాడారు. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు, పేదరికం వేధించినప్పటికీ ఆయన చివరి శ్వాస వరకు కళను, అరుణోదయ రంగాన్ని వదిలిపెట్టలేదని స్పష్టం చేశారు. నాగన్న ఆశయ సాధనకై ఆయన కుటుంబం మొత్తం కళారంగానికి అంకితమైందని న్యూడెమోక్రసీ నాయకులు గుర్తుచేశారు. ఆయన చూపిన విప్లవ మార్గంలో నడవడమే మనం నాగన్నకు ఇచ్చే నిజమైన నివాళి అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ నివాళి సంస్మరణ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు నర్సయ్య, పాపయ్య, ఇర్ప భద్రయ్య, కుంజా కృష్ణ, గుగులోత్ బిచ్చ, గుగులోత్ దేవా, అవుదొడ్డి వెంకన్న, ముల్కపురి రమేష్, మంచ రవీందర్, మంచ రామనాథం, జోగా శ్రీను, అల్లం వెంకన్న, వేప రాణి, మంచ సుశీల, జయసుధ, పూనెం వీరయ్య, పూనెం నర్సయ్య తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంఠారెడ్డి



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 4 (జన సంఘర్షణ)

మెదక్ జిల్లా నిజాంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన బేగంపేట్ పోచవ్వ అనారోగ్యంతో మరణించిన విషయాన్ని స్థానిక గ్రామ సర్పంచ్ అందె కొండల్ రెడ్డి ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి వెంటనే స్పందించి స్థానిక నాయకుల ద్వారా 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలోగ్రామ ఉపసర్పంచ్ శ్యామల శివరములు, గ్రామస్తులు రామచంద్ర రెడ్డి, గోపాల్ రెడ్డి, వార్డు మెంబెర్స్ బ్యాగరి రేణుక, మహిపాల్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# అదనపు కలెక్టర్ నగేష్‌కు ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 4 (జన సంఘర్షణ)

మెదక్ జిల్లాలో సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ కు ఎన్యుమరేషన్ పత్రాలను బిఎల్వోలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో సర్ ప్రక్రియ వేగవంతంగా జరగాలని, ప్రజలందరినీ భాగస్వాములు చేసి, 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటర్‌గా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ తహసిల్దార్ సింధు రేణుక తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

- సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అనురాధ తెలిపారు.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 4: (జన సంఘర్షణ)

మెదక్ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో వివిధ గ్రూపులలో ఖాళీలను భర్తీ చేయుట కొరకు 06-07-2026 సోమవారం స్పాట్ అడ్మిషన్స్ తీసుకోవడం జరుగుతుంది. కావున జిల్లాలోని వివిధ వర్గాల విద్యార్థులు తమ తమ వోరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ తీసుకొని 9:00 వరకు మెదక్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (గర్ల్స్)కు రావాలని వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా సమన్వయకర్త అయిన అనురాధ తెలపడం జరిగింది.

# ఇల్లందు కోర్టుల సమస్యలపై హైకోర్టు జడ్జి జే. శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పణ



ఇల్లందు జూలై 04 (జన సంఘర్షణ)

తెలంగాణ హైకోర్టు (అడ్మినిస్ట్రేటివ్ అండ్ పోర్ట్‌ఫోలియో) గౌరవ న్యాయమూర్తి జస్టిస్ జే. శ్రీనివాసరావును ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఈరోజు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని పలు న్యాయపరమైన సమస్యలను, కోర్టుల పురోగతిని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఇల్లందులో నూతనంగా మంజూరైన సబ్ కోర్టు ప్రారంభంతో పాటు, నూతన కోర్టు భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ ప్రతినిధులు గౌరవ న్యాయమూర్తికి ఒక వినతిపత్రాన్ని అందజేశారు. స్థానిక న్యాయవాదులు, కక్షిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఈ సందర్భంగా వివరించారు. న్యాయవాదులు సమర్పించిన వినతిపత్రంపై గౌరవ జడ్జి జస్టిస్ జే. శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించారు. నూతన కోర్టు భవన నిర్మాణ పనుల పురోగతిపై, సబ్ కోర్టు ఏర్పాటుకు సంబంధించిన వివరాలపై ఆయన సానుకూల వివరణలు కోరారు. అనంతరం ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భూక్యా రవికుమార్ నాయక్, ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు గౌరవ న్యాయమూర్తిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

# వర్షాల వేళ అప్రమత్తంగా ఉండాలి

- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు.
- తడిసిన విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండండి
- రైతులు పొలాల్లోని విద్యుత్ పరికరాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి.




ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 4 (జన సంఘర్షణ)

మెదక్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరమైన జాగ్రత్తలు పాటించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాసరావు సూచించారు. అత్యవసర పరిస్థితులు మినహా వర్షం సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలని, ప్రయాణాలు చేసే వారు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. తడిసిన విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని, ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, ఈదురుగాలులు, వర్షం సమయంలో చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని తెలిపారు. అలాగే వరద నీరు ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నీటితో నిండిన గుంతలను దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు.వర్షం కురుస్తున్న సమయంలో వాహనదారులు అతివేగాన్ని పూర్తిగా నివారించి నెమ్మదిగా వాహనాలు నడపాలని ఎస్పీ సూచించారు. రోడ్లు జారుడుగా ఉండటం, దృశ్యమానత తగ్గడం వల్ల అధిక వేగంతో ప్రయాణిస్తే వాహనం అదుపుతప్పి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు. వాహనాల హెడ్‌లైట్లు, బ్రేకులు, వైపర్లు సక్రమంగా పనిచేస్తున్నాయో ముందుగానే తనిఖీ చేసుకుని, వాహనాల మధ్య సురక్షిత దూరం పాటించాలని సూచించారు. రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్లు, తీగలు, ఇతర విద్యుత్ పరికరాల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, తడి చేతులతో విద్యుత్ పరికరాలను తాకవద్దని సూచించారు. ఉరుములు, మెరుపులు సంభవిస్తున్న సమయంలో పొలాల్లో పని చేయకుండా సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక శాఖలు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యమని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

జన సంఘర్షణ
ఆదివారం
05 జులై 2026

# రామాయంపేటను వెంటనే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

- నియోజకవర్గ సాధనకై పోరాటం చేయాలి.
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 4 (జన సంఘర్షణ)

మెదక్ జిల్లా రామాయంపేట ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా, "మా హక్కు మా రెవిన్యూ డివిజన్" అనే నినాదంతో గత ఎన్నికలకు ముందు 333 రోజుల పాటు జరిగిన నిరాహార దీక్షలు చరిత్రలో నిలిచిపోయాయి.ప్రజల పోరాట ఫలితంగా రెవిన్యూ డివిజన్ ప్రకటించబడినప్పటికీ, నేటికీ అది పూర్తిస్థాయిలో అమలుకాక కలగానే మిగిలిపోవడం అత్యంత బాధాకరం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రామాయంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, అధికారంలోకి రాగానే రెవిన్యూ డివిజన్‌కు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభిస్తామని హామీ ఇచ్చింది. కానీ రెండున్నర సంవత్సరాలు గడిచినా రెవిన్యూ డివిజన్ అమలుపై స్పష్టమైన చర్యలు కనిపించకపోవడం రామాయంపేట ప్రజల ఆశలను నిరాశగా మార్చింది. రామాయంపేటకు రెవిన్యూ డివిజన్ వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ అనేక సందర్భాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లింది. కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాలు సమర్పించడం, సంబంధిత అధికారులతో చర్చించడం జరిగింది. మన ఎంపీ రఘునందన్ రావు కూడా డీడీఆర్‌సీ సమావేశంలో రామాయంపేట రెవిన్యూ డివిజన్ అంశం ఎక్కడ వరకు వచ్చిందని కలెక్టర్‌ను ప్రశ్నించి, తక్షణమే మంజూరు చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి ఉంటే ఈరోజు రామాయంపేట ప్రజలు ఇంత ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఉండేది కాదు. 2009 వరకు నియోజకవర్గంగా వర్ధిల్లిన రామాయంపేట, నేడు కనీసం రెవిన్యూ డివిజన్‌ను కూడా పూర్తిస్థాయిలో పొందలేకపోవడం ఆ ప్రాంతానికి జరిగిన నిర్లక్ష్యానికి నిదర్శనం.మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో భారతీయ జనతా పార్టీ గెలిస్తే మొదటి తీర్మానం రెవిన్యూ డివిజన్‌పై, రెండో తీర్మానం రామాయంపేట నియోజకవర్గ పునరుద్ధరణపై చేస్తామని ప్రజలకు మాట ఇచ్చింది. అయితే ప్రజలు ఇచ్చిన తీర్పు వేరుగా ఉన్నప్పటికీ, అధికారంలో ఉన్నవారు కూడా ఈ అంశంపై తీర్మానం చేయకపోవడం ప్రజలను వంచించినట్లే.రామాయంపేట ప్రజలు నేడు ఒకే ప్రశ్న అడుగుతున్నారు: "మా రెవిన్యూ డివిజన్ ఏమైంది? మా



నియోజకవర్గం తిరిగి వస్తుందా?" ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. రామాయంపేటకు నియోజకవర్గ హోదా సాధించాలంటే ముందుగా రెవిన్యూ డివిజన్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయించుకోవాలి. అందుకే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు రామాయంపేట అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా పోరాడాలి. డీలిమిటేషన్ ప్రక్రియపై చర్చలు జరుగుతున్న ఈ సమయంలో, రామాయంపేట కోల్పోయిన నియోజకవర్గాన్ని తిరిగి సాధించేందుకు ఇది కీలక అవకాశం. ముందుగా రెవిన్యూ డివిజన్ సాధన, తద్వారా నియోజకవర్గ సాధన అనే లక్ష్యంతో మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగాలి.మన తల్లి రామాయంపేట అభివృద్ధి, ఆత్మగౌరవం, భవిష్యత్తు కోసం ప్రతి నాయకుడు గుండెలపై చేయి వేసుకుని పనిచేయాలి. రామాయంపేటకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తుంది.

# దొడ్డి కొమరయ్య స్ఫూర్తి యువతరానికి కావాలి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 4 (జన సంఘర్షణ)

నేటి కార్మిక వ్యతిరేక విధానాలపై, ప్రజా, రైతు వ్యతిరేక విధానాల పై సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ అన్నారు. శనివారం మెదక్ జిల్లా కేంద్రం లోని కేవల్ కిషన్ భవనంలో సీపీఎం పార్టీ, సిఐటీయు, వ్యవసాయ కార్మిక సంఘం, వికలాంగుల సంఘం, గీతా రంగం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నర్సమ్మ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య 1946 జులై 4. ఊరు కడివెండి, జనగామ జిల్లా అప్పట్లో నిజాం రాజు, దొరలు, దేశ్‌ముఖ్‌లు పేద రైతులను, కూలీలను బానిసల్లా చూసేవారన్నారు. వెట్టి చాకిరి, భూమి లాక్కోవడం. దానికి వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్ట్ పార్టీ పోరాటం మొదలుపెట్టిందన్నారు. దొడ్డి కొమరయ్య ఒక పేద యాదవ కులానికి చెందిన గొర్రెల కాపరి. కానీ ఆయనలో అన్యాయం మీద తిరుగుబాటు ఉంది. జులై 4,1946 న దొర విసునూర్ రామచంద్రారెడ్డి గుండాలు గ్రామం మీద పడి సంఘం ఆఫీస్ లాక్కుందామని వస్తే కొమరయ్య ఒక్కడే కాదు, ఊరు ఊరంతా కర్రలు, రాళ్లతో ఎదురు తిరిగిందన్నారు.ఆ దాడిలో గుండాలు జరిపిన కాల్పుల్లో దొడ్డి కొమరయ్య అమరుడయ్యాడు.తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరుడు ఆయనే అన్నారు". "కొమరయ్య తన భూమి కోసం కాదు, ఊరి కోసం, జీతం లేకుండా పని చేయిస్తున్న వెట్టికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. అదే కార్మిక స్పృహ తో ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. 1946 నాటి దొర 2026 నాటి దొర - తేడా. అప్పటి దొరలు. వెట్టి చాకిరి జీతం లేకుండా పని. భూమి లాక్కోవడం.పేదోడి పొలం దొర పేరు మీద సంఘం పెడితే దాడులు. ఆంధ్ర మహాసభ ఆఫీసులు ధ్వంసం. ఇప్పటి 'కొత్త దొరలు' కేంద్ర ప్రభుత్వ విధానాలు 4 లేబర్ కోడ్లు 2020.44 కార్మిక చట్టాలు రద్దు చేసి 4 లేబర్ కోడులను అమల్లోకి తెచ్చిందన్నారు. యజమానులకు అనుకూలంగా 8 గంటల పనినీ, 12 గంటలు చేసే వెసులుబాటు చేసిందన్నారు. సమ్మె చేయాలంటే 60 రోజుల ముందు నోటీస్.అంటే సమ్మె హక్కు లేకుండా చేస్తుందన్నారు.300 మంది దాకా ఉన్న కంపెనీకి ప్రభుత్వ అనుమతి లేకుండా తీసేయొచ్చు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం మాట్లాడుతూ..కార్మికులకు కనీస వేతనం కేంద్రం



చెప్పిన నేషనల్ ఫ్లోర్ వేజ్ రోజుకు 178 రూపాయలు మాత్రమే.నెలకు 4,628 రూపాయలు ఇది 2024 లెక్క. హైదరాబాద్‌లో ఇల్లు అద్దె ఎంత రూ. 8,000 వేల రూపాయలు మరి బతికేది ఎలా అని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ. ఎల్ ఐ సి బ్యాంకులు, రైల్వే, విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మేస్తున్నారు. ఉద్యోగ భద్రత పోయింది. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలే మిగిలాయ నిజాం రోజుల్లో దొర కర్ర పట్టుకున్నాడు.ఇప్పుడు దొర పెన్ను పట్టుకుని చట్టం రాస్తున్నాడు.రూపం మారింది, దోపిడీ మారలేదు. కొమరయ్య తుపాకీకి ఎదురు నిలబడ్డాడు. మనం ఇవాళ లేబర్ ఇన్‌స్పెక్టర్‌కి ఫిర్యాదు చేయడానికి కూడా భయపడితే ఎలా? "ఉద్యోగం పోతుందేమో" అని భయపడి నోరు మూసుకుంటే, రేపు ఉద్యోగంతో పాటు గౌరవం కూడా పోతుంది. ఐక్యతే ఆయుధం కొమరయ్య ఒక్కడు కాదు. కడివెండి గ్రామం మొత్తం ఆయన వెనుక నిలబడింది. అందుకే దొరలు వణికారు. ఇవాళ మన ఫ్యాక్టరీలో 100 మంది ఉంటే,10 మంది పర్మినెంట్,90 మంది కాంట్రాక్ట్ అని మనల్ని విడదీస్తున్నారు. పర్మినెంట్,కాంట్రాక్ట్, మహిళ, పురుష, హిందూ, ముస్లిం - క్రిస్టియన్స్ అందరూ ఒక్కటే యూనియన్.త్యాగం లేకుండా హక్కులు రావు.కొమరయ్య ప్రాణం ఇచ్చాడు.మనం ప్రాణం ఇవ్వక్కర్లేదు. కానీ ఒక్కరోజు వేతనం కోల్పోయి సమ్మెలో పాల్గొనే దమ్ము కావాలి. "నాకెందుకులే"అనే ధోరణి మరాలన్నారు. కార్మికులకు రూ,26,000 కనీస వేతనం.7వ పే కమిషన్ లెక్క ప్రకారం దేశమంతా అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలి. లేబర్ కోడ్లు రద్దు.పాత 44 చట్టాలు తిరిగి తీసుకురావాలి. కాంట్రాక్ట్ పద్ధతి రద్దు.సమాన పనికి సమాన వేతనం,ఉద్యోగ భద్రత ఈ ఎస్ ఐ పిఎఫ్ గిగ్ వర్కర్స్, స్కీమ్ వర్కర్స్‌తో సహా. వలస కార్మికులు స్కీం వర్కర్స్. ట్రాన్స్ ఫోర్ట్ అన్ని రంగాల కార్మికులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం వృద్ధాప్య పింఛన్ ఉద్యోగ భద్రత సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అమలు చేయలేదన్నారు. మాటల్లో "దోపిడీ లేని సమాజం". దొరలు లేని, యజమానులు లేని, కార్మికుడే పాలకుడైన పాలించే విధంగా అడుగులో అడుగు వేసి సాధించుకోవాలని అన్నారు. సంఘటితంగా వుంటూ పక్కన వున్నా పదిమంది మంది కార్మికులతో మాట్లాడు. యూనియన్‌లో చేర్పించు."నా సమస్య" కాదు "మన సమస్య" అనుకావాలన్నారు. కొమరయ్యకు నిజమైన నివాళి. వాట్సాప్ స్టేటస్‌లో కొమరయ్య ఫోటో పెడితే సరిపోదనీ. విశ్వాసంతో రోడ్డు మీదకు రావాలనీ. 1946లో కొమరయ్య కర్ర పట్టుకున్నాడు, ఎందుకంటే దొర తుపాకీ పట్టుకున్నాడు. 2026లో మనం ఎర్రజెండా పట్టుకోవాలి,ఎందుకంటే ప్రభుత్వం పెన్నుతో మన హక్కులు హరిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు సంతోష్, వికలాంగుల సంఘం జిల్లా నాయకులు దుర్గ భవానీ, కవిత,రాణి తదితరులు పాల్గొన్నారు.

# పేదల గడపగడపకు మిషన్ వాక్..

- నేడు డాక్టర్ బాదావత్ రవి గ్రామ సేవా యాత్ర
- సింగరేణి మండలంలోని పలు గ్రామాల్లో ఉచిత వైద్య సేవలు..
- పక్షవాతం, బ్రెయిన్ స్ట్రోక్ బాధితుల పరామర్శ.. అమర జవాన్ కుటుంబానికి సంఘీభావం

సింగరేణి, ప్రతినిధి: (జన సంఘర్షణ)

దేశ, విదేశాల్లో పునరావాస వైద్య సేవల ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందిన కారేపల్లి మండలం కొత్తండ గ్రామానికి చెందిన మిషన్ వాక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బాదావత్ రవి స్వగ్రామ ప్రాంత ప్రజలకు సేవలందించేందుకు నేడు (ఆదివారం) సింగరేణి మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ సేవా యాత్ర చేపట్టనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పక్షవాతం, హార్ట్ స్ట్రోక్, బ్రెయిన్ స్ట్రోక్, వికలాంగులు తదితర నాడీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పేద ప్రజలను వారి ఇళ్ల వద్దకే వెళ్లి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించడంతో పాటు అవసరమైన వైద్య సూచనలు, పునరావాసంపై అవగాహన కల్పించనున్నారు.




పర్యటనలో భాగంగా ఉదయం 8 నుంచి 10 గంటల వరకు బొక్కల తండా, విశ్వనాథపల్లిలో హట్కార్ రాంబాబుతో కలిసి బాధితులను పరామర్శించనున్నారు. అనంతరం భిక్య తండాలో రాంకీతో కలిసి పర్యటిస్తారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సూర్య తండాలో పర్యటించి, దేశ రక్షణలో అమరుడైన సైనికుడు అనిల్ కుటుంబ సభ్యులను పరామర్శించి సంఘీభావం తెలియజేయనున్నారు. తదనంతరం పేరేపల్లిలో శ్రీనివాస్‌తో కలిసి సేవా కార్యక్రమాల్లో పాల్గొని, సాయంత్రం మేకల తండా, దుబ్బ తండాల్లో టీచర్ హరితో కలిసి బాధితులను కలవనున్నారు. అనంతరం గంగారాం తండాలో సర్పంచ్ కిరణ్‌తో కలిసి గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకోనున్నారు. విదేశాల్లో సంపాదించిన అనుభవాన్ని స్వస్థల ప్రజల ఆరోగ్యానికి వినియోగించాలనే సంకల్పంతో డాక్టర్ బాదావత్ రవి ప్రతి ఆదివారం గ్రామాల్లో పర్యటిస్తూ ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని, పేదలకు నాణ్యమైన వైద్యం చేరువ చేయడమే మిషన్ వాక్ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో స్థానిక ప్రజలు, శ్రేయోభిలాషులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 4 (జన సంఘర్షణ)



తొలి సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 81వ వర్ధంతి సందర్భంగా శనివారం మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత దొడ్డి కొమురయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.ప్రభుత్వం నుంచి బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, డిపిఓ యాదయ్య,గిరిజన సంక్షేమ అధికారి నీలిమ డీఈఓ రాజు బీసీ సంక్షేమ అధికారులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నేడు నర్సాపూర్‌లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ సెంటర్ కార్యక్రమం

- బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేశం గౌడ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 4 (జన సంఘర్షణ)



మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆధ్వర్యంలో రేపు తేదీ: 05-07-2026 ఆదివారం ఉదయం 9 గంటలకు నర్సాపూర్ పట్టణ ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో శిశిర హాస్పిటల్ వారి సహకారంతో డాక్టర్ సింధు మాధవనేని ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టింగ్ సెంటర్ నిర్వహించనున్న సందర్భంగా బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగసని సురేష్, ఓ బి సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ రెడ్డి, జిల్లా కోశాధికారి ఆంజనేయులు గౌడ్, జిల్లా నాయకులు రమేష్ గౌడ్, జిల్లా బీజేవైఎం రాష్ట్ర నాయకులు వాల్దాస్ అరవింద్, తదితరులు ఆసుపత్రిని పరిశీలించడం జరిగింది. అదేవిధంగా జిల్లా అధ్యక్షుల వారు రేపటి కార్యక్రమానికి మెదక్ జిల్లా నాయకులు మండల పట్టణ అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు అందరూ కూడా తప్పనిసరిగా హాజరు కావాలని కోరడం జరిగింది.

# కంఠారెడ్డి తిరుపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 4 (జన సంఘర్షణ)

మెదక్ పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు శనివారం మెదక్ జిల్లా బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నిమ్మల నాగులు, గోదల కృష్ణ, తలారి సంతోష్, ఇప్ప భరత్,చింతల కార్తీక్, లోకమైన మనోహర్, ఇప్ప రాకేష్,ఆది శశాంక్ రాజ్, మేకల సాయిదీప్, ఉత్సవ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు చంద్రమోహన్ గౌడ్, మెంగరపు కిరణ్ గౌడ్, రోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కవితకు ఈసీ షాక్: టీఆర్ఎస్ పేరు




- మార్చుకోవాల్సిందే ఎన్నికల సంఘం

హైదరాబాద్/జూలై 4/(జన సంఘర్షణ)

(ఈసీ) కవితకు షాక్ ఇస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. కవిత స్థాపించిన కొత్త పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' పేరుపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, 'టీఆర్ఎస్' పేరును మార్చుకోవాలని ఈసీ స్పష్టం చేసింది. ఈ మేరకు కవితకు లేఖ రాసిన కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ), 'టీఆర్ఎస్' పేరుపై ప్రజల నుండి అనేక అభ్యంతరాలు వ్యక్తమైనందున, ఆ పేరును కొనసాగించడం కుదరదని వెల్లడించింది. అంతేకాకుండా, 15 రోజుల్లోగా మూడు ప్రత్యామ్నాయ పేర్లను ఇవ్వని పక్షంలో, ఎలాంటి తదుపరి సమాచారం లేకుండా పార్టీ దరఖాస్తును మూసివేస్తామని సీఈసీ స్పష్టం చేసింది.

# పీడీఎస్ బియ్యాన్ని అక్రమమార్గంలో తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

◆ **జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్ హెచ్చరించారు.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 4: (జన సంఘర్షణ)



పీడీఎస్ బియ్యాన్ని అక్రమ మార్గంలో తరలించడం, మళ్లించడం ఆవక తవకలకు పాల్పడితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫలాధికారి నిత్యానంద్ హెచ్చరించారు. అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్, వారి సిబ్బంది, స్టేట్ టాస్క్ ఫోర్స్ టీమ్-2, హైదరాబాద్ అధికారులతో కలిసి మెదక్ పట్టణంలోని ఎన్. నర్సమ్మ నిర్వహిస్తున్న ఫెయిర్ ప్రైస్ షాప్ నెం.1784018 లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారని విద్యానంద్ తెలిపారు. తనిఖీలలో షాపులో 12.42 క్వింటాళ్ల సన్న బియ్యం మరియు 61.28 క్వింటాళ్ల దొడ్డ బియ్యం నిల్వలు తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో సంబంధిత డీలర్‌పై అత్యావశ్యక వస్తువుల చట్టం, 1955 ప్రకారం సెక్షన్ 6-ఏ కింద కేసు నమోదు చేయడం జరిగింది.రేషన్ కార్డు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు, తదుపరి జిల్లా కలెక్టర్ (సివిల్ సప్లైస్) వారి ఆదేశాలు వెలువడే వరకు దుర్గాప్రసాద్ నిర్వహిస్తున్న ఫెయిర్ ప్రైస్ షాప్ నెం. 1784002 కు సదరు షాపు ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరా అధికారి మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలోని ఏ ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్ అయినా పీడీఎస్ బియ్యాన్ని అక్రమ మార్గంలో తరలించడం, మళ్లించడం లేదా దుర్వినియోగం చేసినట్లు గుర్తిస్తే,వారిపై కూడా సెక్షన్ 6-ఏ కింద కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.

# తూజల్ పూర్‌లో వర్షానికి కూలిన నివాస గృహం

కామారెడ్డి , బీబీపేట్ జులై 04 ( జన సంఘర్షణ )



కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం తూజల్ పూర్‌లో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చిట్టపురం ఎల్లయ్య నివాస గృహం కూలిపోయిందని స్థానికులు తెలిపారు. ఆసమయంలో కుటుంబ సభ్యులు నిద్రిస్తున్నప్పటికీ అప్రమత్తమై బయటకు రావడంతో ప్రాణాపాయం తప్పింది. ఇంట్లోని సామగ్రి ధ్వంసమై ఆస్తి నష్టం వాటిల్లింది. సమాచారం అందుకున్న అర్ఐ రాము, సర్పంచ్ ప్రణీత శ్రీనివాస్, జీపీఓ హరి, కార్యదర్శి రాజశేఖర్ ఘటనాస్థలాన్ని పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారు.

# మాజీ ముఖ్యమంత్రి గవర్నర్ రోశయ్య జయంతి ఘనంగా నిర్వహణ

జన సంఘర్షణ 4-7-2026



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావు పేట మున్సిపాలిటీ పరిధిలో మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత కె. రోశయ్య జయంతి వేడుకలను ఈరోజు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. చాంబర్ ఆఫ్ కామర్స్, వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సరళమైన జీవనం, నిబద్ధత గల రాజకీయం, పరిపాలనా దక్షతకు మారుపేరుగా నిలిచిన రోశయ్య సేవలను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా, ఆర్థిక మంత్రిగా ఆయన రాష్ట్ర అభివృద్ధికి చేసిన కృషి చిరస్మరణీయమని, యువతకు ఆయన జీవితం ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మెడికల్ షాప్ అసోసియేషన్ అధ్యక్షులు కొనిజర్ల ఉమా మహేశ్వర రావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కంచర్ల భాస్కరరావు, మండల ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ శీమకుర్తి శ్రీనివాస్, మాజీ దేవస్థానం అధ్యక్షులు ముత్త సమాకర్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సమయం గంగాధర్ రావు, దుపగుంట్ల వెంకటేశ్వరరావు, శ్రీను, పోలిపల్లి గోపీనాథ్, యశోద వెంకటరావు, శీమకుర్తి సుబ్బారావు, వాసవి క్లబ్ జోన్ చైర్మన్, మహాత్మా ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జల్లిపల్లి దేవరాజు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ కౌన్సిలర్ మాయ మల్లేశం జన్మదిన వేడుకలు

◆ **కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 4 (జన సంఘర్షణ)



మెదక్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మాయ మల్లేశం జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంఠరెడ్డి.తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాయ మల్లేశంతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించి, ఆయురారోగ్యాలతో పాటు ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చంద్రమోహన్ గౌడ్, తలారి సంతోష్, మెంగరపు కిరణ్ గౌడ్, ముదిరాజ్ సంఘం నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని మాయ మల్లేశంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మంథనిలో యూరియా నిల్వలు

మంథని/జూలై 4/(జన సంఘర్షణ)



పుష్కలం: సులభకొనుగోలుకు ప్రత్యేక యాప్ మంథని మండలంలో ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు అవసరమైన యూరియా నిల్వలు పుష్కలంగా అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారిణి డాక్టర్ నవ్య జులై 04న తెలిపారు. యూరియా కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రవేశపెట్టిన ప్రత్యేక యాప్ విజయవంతంగా అమలవుతోందని ఆమె మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు. గత రెండు వారాలుగా ఈ యాప్ అందుబాటులో ఉండటంతో రైతులు సులభంగా యూరియాను బుక్ చేసుకుని కొనుగోలు చేస్తున్నారని డాక్టర్ నవ్య పేర్కొన్నారు. రైతులందరూ ఈ యాప్ను సద్వినియోగం చేసుకుని అవసరమైన యూరియాను ముందుగానే బుక్ చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రస్తుతం మండలంలో 22,623 యూరియా బస్తాలు, అంటే 1,000 మెట్రిక్ టన్నులకు పైగా నిల్వలు ఉన్నాయని వివరించారు. అదనంగా, ప్రతిరోజూ 50 మెట్రిక్ టన్నుల యూరియా కోసం ఇండెంట్ పంపుతున్నట్లు తెలిపారు.ప్రస్తుతం ఉన్న ఈ నిల్వలు రాబోయే 15 రోజులకు పైగా సరిపోతాయని, దీనికి తోడు ప్రతిరోజూ అదనపు కోటా కూడా వస్తోందని డాక్టర్ నవ్య స్పష్టం చేశారు. కాబట్టి రైతులు యూరియా కొరతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె భరోసా ఇచ్చారు. యూరియా కొనుగోలులో ఏవైనా సమస్యలు ఎదురైతే నేరుగా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని రైతులకు సూచించిన ఆమె, రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పునరుద్ఘాటించారు.

# తలసేమియా వ్యాధి పిల్లల కోసం రక్తదానం

పోతంగల్/జూలై 4/(జన సంఘర్షణ)




నిజామాబాద్ జిల్లా బ్లడ్ సెంటర్లో తలసేమియా వ్యాధి బారిన పడిన పిల్లల కోసం డాక్టర్. సితాలే రమేష్ ఆధ్వర్యంలో, నరేందర్ స్వచ్ఛందంగా వెళ్లి నిజామాబాద్ బ్లడ్ సెంటర్లో రక్తదానం చేశారు. డాక్టర్. సితలే రమేష్, తలెసేమియా వ్యాధి పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. నరేందర్ రక్తదానం చేయడం మా జన్మ సుకృతం, అదేవిధంగా డాక్టర్.సితలే రమేష్ మాలాంటి వ్యాధుల బారిన పడిన వాళ్లకు, వెంబడింది మరియు నిరుపేదలకు ఇబ్బందులు ఉందని తెలియగానే, ఎంతోమందికి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం తన వాట్సప్ స్టేటస్ ద్వారా తన వంతు అయిన ఆర్థిక సాయలు చేస్తున్నందుకు డాక్టర్ సితలే రమేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సీపిఏం నుంచి బియల్‌ఏ ల ఎంపిక

◆ **17 బియల్ ఏ లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, జూన్ 04(జనసంఘర్షణ):




చర్ల బిఎస్ రామయ్య భవనంలో సిపిఎం పార్టీ ఆఫీసులో ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా సిపిఎం పార్టీ నుండి 17 మంది బూత్ ఏజెంట్లుగా బి ఎల్ ఏ లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు మాట్లాడుతూ.. ప్రతి ఏజెంటు సక్రమంగా బిఎల్ఓ ల తో కలిసి సర్వే కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు. బందెల చంటి, పొడుపు గంటి సమ్మక్క, భీమగోని నవీన్, వరదల వరలక్ష్మి, అదేవిధంగా పార్టీ సభ్యులు మచ్చ రాము, గంధం శ్రావ్యా రావులపల్లి లక్ష్మి, పలక సైలు తదితరులు పాల్గొన్నారు.

# కన్నకొడుకును కడతేర్చిన కసాయి తండ్రి...

◆ **కల్లూరులో విషాదం**
◆ **కొడుకును కడతేర్చిన కసాయి తండ్రి**
◆ **మద్యం మత్తులో ఈ ఘటన...**

ఖమ్మం జిల్లా/జూలై 4/(జన సంఘర్షణ)



ఖమ్మం జిల్లా కల్లూరులో జరిగిన సంఘటన. స్థానికుల వివరాలు ప్రకారం... పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన కొత్తపల్లి సీతారాములు ఆటో డ్రైవర్... శుక్రవారం రాత్రి ఎనిమిదిన్నర గంటల సమయంలో మద్యం మత్తులో తన ఒక్కగానొక్క కుమారుడు కొత్తపల్లి కిరణ్ కుమార్(30) ను దగ్గరలోని బెల్ట్ షాపుకు తీసుకువెళ్లి ఫుల్లుగా మద్యం తాగించి తిరిగి తన ఇంటికి తీసుకొచ్చి విసక్షణారహితంగా కొట్టి, తల వెనక భాగంపై బలమైన గాయం చేయడంతో విపరీతమైన రక్తస్రావంతో కిరణ్ కుమార్ కుప్పకూలిపోయాడు. కిరణ్ చనిపోయాడని నిర్ధారించుకున్న తండ్రి సీతారాములు తన ఆటోలో పారిపోయాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మూడు బృందాలుగా విడిపోయి హంతకుడిని గాలిస్తున్నారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

# రామా రెడ్డి పోలీసులు చాకచక్యంతో ట్రాలీ ఆటో చోరీ కేసు ఛేదన

◆ **అంతర్ జిల్లా అలవాటు నేరస్థుడు అరెస్ట్, దొంగిలించిన వాహనం స్వాధీనం**
◆ **నిజామాబాద్లో బైక్ చోరీ చేసి రామారెడ్డిలో ట్రాలీ ఆటో ఎత్తుకెళ్లిన నిందితుడు**
◆ **దర్యాప్తు బృందాన్ని అభినందించిన ఎస్పీ**

కామారెడ్డి, ప్రతినిధి/జూలై 4/(జన సంఘర్షణ)

రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ట్రాలీ ఆటో చోరీ కేసును రామారెడ్డి పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. అంతర్ జిల్లా అలవాటు నేరస్థుడిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించడంతో పాటు దొంగిలించబడిన ట్రాలీ ఆటోను స్వాధీనం చేసుకున్నారు.

కేసు వివరాలు: తేదీ 24.06.2026 సాయంత్రం సుమారు 17:00 గంటలకు నిజామాబాద్ నివాసి తోట నారాయణ రామారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు, ఇస్సన్నపల్లి గ్రామానికి చెందిన భూమ్పల్లి నరేష్కు చెందిన బజాజ్ ట్రాలీ ఆటో నెం. AP25X7950 ను తేదీ 23.06.2026 రాత్రి సుమారు 8:30 గంటలకు రామారెడ్డి మండలం పోసానిపేట గ్రామంలోని శ్రీనివాస బిన్నీ రైస్ మిల్ షెడ్డు వద్ద పార్క్ చేసి ఇంటికి వెళ్లారు. మరుసటి రోజు ఉదయం రైస్ మిల్లు సిబ్బంది షెడ్డు వద్ద ట్రాలీ ఆటో కనిపించకపోవడంతో సమాచారం అందించారు. దీంతో ఫిర్యాదుదారుడు రామారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**అంతరల్లా నేరస్థుడి అరెస్ట్...**

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ పర్యవేక్షణలో కామారెడ్డి రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, రామారెడ్డి ఎస్ఐ మురళి ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి




దర్యాప్తును ముమ్మరం చేశారు. దర్యాప్తులో భాగంగా నిందితుడు కానుగుల ఏ కుమ్మరి రాజు, మంచిప్ప గ్రామం, మోపాల్ మండలం, నిజామాబాద్ జిల్లా వాసిని తేదీ 04.07.2026న వాహన తనిఖీల సందర్భంగా అనుమానాస్పదంగా సంచరిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రాథమిక విచారణలో నిందితుడు నిజామాబాద్లో దొంగిలించిన మోటార్ సైకిల్పై రామారెడ్డికి వచ్చి ట్రాలీ ఆటోను అపహరించిన అనంతరం, ఆ మోటార్ సైకిల్ను సమీపంలోని పొలాల్లో దాచిపెట్టినట్లు వెల్లడైంది. అనంతరం దాచిపెట్టిన బైకు విక్రయించేందుకు వచ్చిన సమయంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు అతడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

విచారణలో నిందితుడు తన సహచరుడు గోత్రాల నాగరాజుతో కలిసి నిజామాబాద్లో ఒక మోటార్ సైకిల్ను, అనంతరం దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మరో మోటార్ సైకిల్ను దొంగిలించినట్లు, అనంతరం పోసానిపేట శివారులోని శ్రీనివాస బిన్నీ రైస్ మిల్ షెడ్డు నుంచి బజాజ్ ట్రాలీ ఆటో నెం. AP25X7950 ను అపహరించినట్లు అంగీకరించాడు. నిందితుడి స్వాధీనం నుంచి దొంగిలించబడిన బజాజ్ ట్రాలీ ఆటో AP25X7950 తో పాటు ఒక ఐక్యూ స్మార్ట్ఫోన్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి గౌరవ న్యాయస్థానం ముందు హాజరు పరచనున్నారు.

**అలవాటు నేరస్థుడిగా గుర్తింపు..**

ప్రధాన నిందితుడు కానుగుల ఏ కుమ్మరి రాజు గతంలో కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ తదితర జిల్లాల్లో నమోదైన పలు ఆస్తి నేరాల్లో నిందితుడిగా ఉండి, పలుమార్లు జైలు శిక్ష అనుభవించిన అలవాటు నేరస్థుడని డీఎస్పీ తెలిపారు. కాగా, ఈ కేసులో సహనిందితుడు గోతాల నాగరాజుఇప్పటికే దేవునిపల్లి పోలీస్ స్టేషన్లో నమోదైన మరో కేసులో అరెస్టై జిల్లా జైలులో ఉన్నాడు.

**దర్యాప్తు బృందానికి అభినందనలు**

ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించి, దొంగిలించబడిన ట్రాలీ ఆటోను స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించిన రామారెడ్డి ఎస్ఐ మురళి, కామారెడ్డి రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్తో పాటు దర్యాప్తులో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అభినందించినట్లు కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ తెలిపారు.

# దొంగ కరెంటు వాడుకుంటున్న పట్టించుకోని విద్యుత్తు అధికారులు

పోతంగల్/ జులై4/(జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల పరిధిలోని కొడిచ్చర్ల గ్రామ శివారు నందు గల సర్వే నెంబరు 334/2 బోరు మోటర్లు వేసుకొని రైతు పీరాబోయి డి డి లు కట్టుకొని వ్యవసాయం సాగు చేసుకుంటూ ఉన్నాడు విద్యుత్ డిపార్ట్మెంట్ వారు ట్రాన్స్ఫార్మర్ 2008లో పెట్టినారు. గత రెండు మూడు సంవత్సరాల నుండి మాగిరి గంగారం, మారుతి దొంగతనంతో ఆ ట్రాన్స్ఫారం పై దొంగ కలెక్షన్లు పెట్టుకుని విద్యుత్ చోరీ చేస్తూ బోరు మోటర్లకు వాడుకుంటున్నారు. ట్రాన్స్ఫారం నుంచి కరెంటు సర్వీస్ వైర్లు భూమిపై నుండి వారి బోరుకు కలెక్షన్ తీసుకున్నారు ఎవరైనా రైతులు గాని కూలీలు గాని మూగజీవులు గాని ఆ కరెంట్ వైర్లకు షాక్ తగిలితే చనిపోతే కూడా విద్యుత్ అధికారులకు పట్టింపు లేదా? నా ట్రాన్స్ఫర్ పై పలన వారు దొంగ కరెంటు వాడుకుంటున్నారని పో తంగల్ సబ్ స్టేషన్ ఏ ఏ ఈ కి గత రెండు రోజుల క్రితం రైతు పీరాబోయి దరఖాస్తు ఇవ్వగా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు వెంటనే పై విద్యుత్తు అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు ఏడిఈ చర్యలు తీసుకోవాలని దరఖాస్తు ఇవ్వడం జరిగింది రైతు పీరబోయి తెలియజేశారు.జిమ్ లో నిషేదిత స్టెరాయిడ్ విక్రయిస్తుం ముఠా అరెస్టు .... నిషేదిత స్టెరాయిడ్ లు ఇంజక్షన్ లను యువత కు విక్రయిస్తున్న ముఠా ను పట్టుకున్నారు, సికింద్రాబాద్ జోన్ కమిషనర్ టాస్క్ ఫోర్స్ ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సంయుక్తంగా ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ముఠా వివరాలను టాస్క్ ఫోర్స్ డీసీపీ రఘునాథ్ గైక్వాడ్ తెలిపారు వీరి వద్ద భారీ మొత్తంలో 'టెర్మిన్ (నియాన్)' (ఎవతీఎఱఅ/చీవశీఅ), 'మెఫెన్ టెర్మిన్ సల్ఫేట్ ఇంజెక్షన్ మరియు ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన మరియు జిమ్ శిక్షణతో సంబంధం ఉన్న ప్రధాన విక్రేతలు బట్టే శివ, మహమ్మద్ ఫుర్ఖానుద్దీన్ ఫైసల్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.





# చైన్ స్నాచింగ్ దొంగల ముఠా అరెస్ట్...

❑ బంగారం, కారు స్వాధీనం

నిజామాబాద్ నవీపేట/జులై 4/(జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లాలో బస్టాండ్లలో రద్దీని ఆసరాగా చేసుకుని వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని బంగారు గొలుసులు, ఆభరణాలు దొంగతనం చేస్తున్న అంతర్-జిల్లా ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుంచి సుమారు రూ.10 లక్షల విలువైన 63 గ్రాముల బంగారం, అలాగే దొంగతనాలకు ఉపయోగించిన మారుతి ఎర్టిగా కారు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కేసు వివరాలను నిజామాబాద్ డివిజన్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ బి. ప్రకాష్ వెల్లడించారు. బస్టాండ్లలో బస్సు ఎక్కే సమయంలో మహిళల మెడలోని బంగారు గొలుసులు, పుస్తెలతాడు, గుండ్ల తాడువంటి ఆభరణాలను కత్తిరించి దొంగతనం చేసి పరారవుతున్నట్లు విచారణలో తేలిందని ఆయన తెలిపారు. దర్యాప్తు నవీపేట్ పోలీస్ స్టేషన్ సబ్ - ఇన్స్పెక్టర్ కె. శ్రీకాంత్ నేతృత్వంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ముఠా ఒకే కుటుంబానికి చెందిన సభ్యులతో ఏర్పడి, పథకం ప్రకారం బస్టాండ్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతోంది. అరెస్టైన నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి: ప్రధాన నిందితురాలు ఖతీజా బేగం (67), భర్త షేక్ బషీర్, నివాసం నయాబాద్, భైంసా. ఆమె







కుమార్తె నజ్మా బేగం (29). కుమారుడు షేక్ అన్జద్ (39). అలాగే అబ్దుల్ జుబైర్, షేక్ వసీం అహ్మద్ ఏ నదీమ్, తహేరా తదితరులు ఈ ముఠాలో సభ్యులుగా ఉన్నారు. వీరందరూ కలిసి వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల స్వాధీనంలోకి వచ్చిన సొత్తులో ఖతీజా బేగం వద్ద నుంచి 20 గ్రాముల బంగారు నెక్లెస్, నజ్మా బేగం వద్ద నుంచి 15 గ్రాముల బంగారు చైన్ మరియు 8 గ్రాముల బంగారు కమ్మలు, షేక్ అంజద్ వద్ద నుంచి 20 గ్రాముల బంగారు గుండ్ల తాడు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం సుమారు 63 గ్రాముల బంగారం విలువ దాదాపు రూ.10 లక్షలుగా అంచనా వేశారు. అదనంగా దొంగతనాలకు ఉపయోగించిన ఎర్టిగా కారు (నెంబర్ టీఎస్ 16 ఈయు 9404) కూడా స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు నిజామాబాద్, నందిపేట, నవీపేట్ ప్రాంతాల్లో జరిగిన పలు కేసుల్లో తమ పాత్రను అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. తాజాగా దొంగిలించిన బంగారం అమ్మేందుకు నిజామాబాద్కు వస్తుండగా పోలీసులు ముందస్తు సమాచారం ఆధారంగా వీరిని పట్టుకున్నట్లు తెలిపారు. సీనియర్ అధికారుల పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ నిర్వహించబడింది. ఈ కేసు చేధనలో పాల్గొన్న పోలీస్ బృందాన్ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అభినందించారు. ప్రజలు బస్టాండ్లు,రద్దీపదేశాలో అప్రమత్తంగా ఉండాలని అనుమానాస్పదవ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

# విప్లవోద్యమ నాయకుడు అరుణోదయ నాగన్నకు బోధన్లో విప్లవ నివాళులు

బోధన్/జులై 4/(జనసంఘర్షణ)

వ్యవస్థాపక సభ్యులు, ప్రతిఘటన సాంస్కృతికోద్యమ నాయకుడు, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ అరుణోదయ నాగన్న అనారోగ్యంతో ఖమ్మంలో తుది శ్వాస విడిచారు. ఆయన మృతికి సంతాపంగా శనివారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం ఎల్బీఎస్ నగర్లోని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో కామ్రేడ్ అరుణోదయ నాగన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా, పీడీఎస్యూ జిల్లా అధ్యక్షుడు ఆర్. గౌతంకుమార్ మాట్లాడుతూ, కామ్రేడ్ నాగన్న ఎమర్జెన్సీ కాలంలోనే విప్లవోద్యమానికి ఆకర్షితులయ్యారని, అప్పటి నుండి నేటి వరకు సాంస్కృతిక ఉద్యమంలో అలుపెరగని కృషి చేశారని కొనియాడారు. ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు ఆయన అనేక ప్రజా కళారూపాలు, బుర్రకథలు, జానపదాలను రచించడమే కాకుండా, స్వయంగా పాడి ప్రజలను మేలుకొలిపారని తెలిపారు. ఆయన పాడిన పాటలు రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయని, గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమ అమరవీరుల నుండి కాచనపల్లి అమరవీరుల వరకుఅందరినీ ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా పాటలు రాశారని గుర్తుచేశారు. అరుణోదయ నాగన్న పేదరికం, అనారోగ్యంతో పోరాడుతూనే తుది శ్వాస వరకు విప్లవ ఉద్యమంలో పనిచేశారని, ఆయన మరణం సాంస్కృతిక, విప్లవ ఉద్యమానికి తీరని లోటని నాయకులు పేర్కొన్నారు.





నాగన్న ఆశయాలైన నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం ప్రజాయుద్ధ పంథాలో పోరాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ నివాళులర్పణ కార్యక్రమంలో అఖిల భారత రైతు సంఘం నాయకులు పేరోళ్ల పోశెట్టి, సూర్య, విట్టల్, అరుణోదయ జిల్లా నాయకులు ఎస్. సుధాకర్, న్యూడెమోక్రసీ నాయకులు సంజీవ్, అశోక్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తులు బోధన్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా

బోధన్/జులై 4/(జన సంఘర్షణ)

కల్తీ కల్లు మిస్సింగ్ కల్లు సేవించిన అనంతరం మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు శనివారం బోధన్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఎడపల్లి మండలం అంబం గ్రామానికి చెందిన విట్టల్ శుక్రవారం బోధన్ శివారులోని ఓ కల్లు దుకాణంలో కల్లు సేవిస్తుండగా అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే ఆయనను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, మృతుడి కుటుంబానికి న్యాయం చేసి తగిన ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఎక్సైజ్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. సమాచారం అందుకున్న ఎక్సైజ్ అధికారులు ఆందోళనకారులతో మాట్లాడారు. ఘటనపై విచారణ జరిపించి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.







# జిమ్‌లో నిషేధిత స్టెరాయిడ్ విక్రయిస్తుం ముఠా అరెస్టు ...

హైదరాబాద్/జులై 4/(జన సంఘర్షణ)



నిషేదిత స్టెరాయిడ్‌లు ఇంజక్షన్ లను యువతకు విక్రయిస్తున్న ముఠాను పట్టుకున్నార., సికింద్రాబాద్ జోన్ కమిషనర్ టాస్క్ ఫోర్స్ ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సంయుక్తంగా ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ముఠా వివరాలను టాస్క్ ఫోర్స్ డీసీపీ రఘునాథ్ గైక్వాడ్ తెలిపారు. వీరి వద్ద భారీ మొత్తంలో 'టెర్మిన్ (నియాన్)' (Termin/Neon), 'మెఫెన్ టెర్మిన్ సల్ఫేట్ ఇంజెక్షన్ మరియు ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన మరియు జిమ్ శిక్షణతో సంబంధం ఉన్న ప్రధాన విక్రేతలు బట్టే శివ మరియు మహమ్మద్ ఫుర్ఖానుద్దీన్ ఫైసల్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# రూ.58,490 నగదు, 10 సెల్‌ఫోన్లు, 5 బైక్‌లు స్వాధీనం

❑ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం తప్పదన్న పోలీస్ కమిషనర్.....

నిజామాబాద్/ జులై 4/(జన సంఘర్షణ)




నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చట్టవ్యతిరేక కార్యకలాపాల నిర్మూలనలో భాగంగా నందిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నూత్‌పల్లి గ్రామ సమీపంలోని ఓ గెస్ట్ హౌస్‌పై చీతా ఫోర్స్ బృందం శనివారం మెరుపు దాడి నిర్వహించింది. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 10 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఏసీపీ మస్తాన్ అలీ పర్యవేక్షణలో చీతా ఫోర్స్ ఈ దాడిని చేపట్టింది. నిందితుల వద్ద నుంచి రూ.58,490 నగదు, 10 సెల్‌ఫోన్లు, 5 మోటార్‌సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నిందితులను, స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లు, వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల కోసం నందిపేట పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పేకాట, జూదం, గుట్కా, మత్తు పదార్థాల విక్రయాలు తదితర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని వెల్లడించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.

# చాయ్‌తో చర్చలు... ప్రజల సమస్యలపై స్పందన

❑ సర్ ప్రక్రియపై బీఎల్‌ఏ లకు కీలక సూచనలు

నిజాంసాగర్/జులై 4/(జన సంఘర్షణ)



నిజాంసాగర్ మండల కేంద్రంలోని ఓ చాయ్ హోటల్‌లో సాధారణ ప్రజలతో కలిసి చాయ్ తాగుతూ వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు. ప్రజలతో ఆత్మీయంగా మమేకమై గ్రామంలోని సమస్యలు, అభివృద్ధి అవసరాలు, స్థానిక పరిస్థితులపై నేరుగా ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు లిఏలే మల్లికార్జున్ కూడా పాల్గొని ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం బూత్ లెవల్ ఏజెంట్లు తో సమావేశమై సర్ ప్రక్రియపై సమగ్రంగా చర్చించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ప్రతి అర్హులైన ఓటరుకు న్యాయం జరిగేలా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల మధ్య కూర్చొని వారి సమస్యలను వినడం, అదే సమయంలో పార్టీ శ్రేణులతో ఎన్నికల ప్రక్రియపై సమీక్ష నిర్వహించడం ద్వారా ప్రజా సేవకు, ప్రజాస్వామ్య పరిరక్షణకు నాయకత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తుందో ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది.

# నాగర్ కర్నూల్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన

❑ ఊరుకొండ పేటలో ఆంజనేయస్వామి ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు
❑ పూర్ణకుంభంతో ముఖ్యమతికి స్వాగతం పలికిన అర్చకులు
❑ 10 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నాగర్ కర్నూల్/జులై 4/(జన సంఘర్షణ)



జడ్పిటిసిగా పదవి చేపట్టి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేస్తున్న రేవంత్ రెడ్డి 20 ఏళ్ల రాజకీయ ప్రస్తావనం పై నాగర్ కర్నూల జిల్లాలో సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించారు. ఊరుకొండ హనుమాన్ ఆలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం 10 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం తన మిత్రులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. చిన్ననాటి మిత్రులను దూరం చేయకుండా రేవంత్ రెడ్డి వారితో వారితో సమ్మేళనం నిర్వహించి వారితో కలిసి భోజనం చేశారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక



# కరెంట్ షాక్‌తో మృతి చెందిన వ్యక్తి భార్యకు 50 లక్షల భీమా సొమ్ము చెల్లించాలి

- మానసిక వేదనకు గురి చేసినందుకు 5 వేలు, ఖర్చులకు గాను 5 వేలు చెల్లించాలి
- నిజామాబాద్ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ చైర్ పర్సన్ సువర్ణ జయశ్రీ తీర్పు

నిజామాబాద్/జులై 4/(జన సంఘర్షణ)

వ్యవసాయ భూమిలో పనులు చేస్తూ కరెంట్ షాక్ తో మృతి చెందిన ఏనుగు చంద్రశేఖర్ భార్య ఏనుగు పద్మకు ఫ్యామిలి ఆక్సిడెంటల్ కేర్ ఇన్సూరెన్స్ పాలసీ ప్రకారం స్టార్ హెల్త్ అండ్ అల్లీడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ 50 లక్షల రూపాయలు భీమా సొమ్ము చెల్లించాలని నిజామాబాద్ ??? వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ అధ్యక్షురాలు సువర్ణ జయశ్రీ తీర్పు చెప్పారు. ఏనుగు చంద్రశేఖర్, పద్మ దంపతులు ఆర్మూర్ పట్టణ శివారులోని ఆలూర్ రహదారి పక్కన ఇంటిలో నివాసముంటు భారత్ గ్యాస్ సుమన్ వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకునే వారు. వారు స్టార్ హెల్త్ అండ్ అల్లీడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ నిజామాబాద్ బ్రాంచ్ లో 4426 రూపాయల ప్రీమియం చెల్లించి 50 లక్షల ఫ్యామిలి ఆక్సిడెంట్ కేర్ ఇన్సూరెన్స్ పాలసి తీసుకున్నారు. రోజువారి వ్యవసాయ పనులలో భాగంగా 2023 ఫిబ్రవరి, 21 న పొలంలోని బోర్ బావి దగ్గర కరెంట్ మీటర్ ఆన్ చేయబోగ కరెంట్ షాక్ తో మృతి చెందాడు. అతని భార్య ఏనుగు పద, నిన్నవెలిన తన భర్త ఇంటికి రాకపోయేసరికి బంధువులతో వెతకగా పొలంలోని మోటారు బావి దగ్గర భర్త చంద్రశేఖర్ చనిపోయి ఉండటం గమనించింది. సంఘటన గూర్చి ఆర్మూర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రాథమిక విచారణ నివేదికను రూపొందించిన అనంతరం మృతుడు చంద్రశేఖర్ ను ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి డాక్టర్ చే పోస్ట్ మార్టం చేయించిన పోలీసులు పూర్తిస్తాయిలో విచారణ అనంతరం ఫైనల్ రిపోర్ట్ ను మేజిస్ట్రేట్ కోర్టుకు సమర్పించారు. కేసుకు సంబందించిన అన్ని పత్రాలతో మృతుడు చంద్రశేఖర్ భార్య పద్మ సీనియర్ న్యాయవాది నల్లవెల్లి శ్రీనివాస్ రెడ్డిని సంప్రదించడంతో ఆయన ఆమె అందజేసిన పత్రాలను అధ్యయనం చేసి పిటిషన్ ను తయారు చేసుకుని వినియోగదారుల పరిరక్షణ చట్టం -2019 ప్రకారం నిజామాబాద్ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ లో ఫిర్యాదు దాఖలు చేశారు. ఫిర్యాదులో స్టార్ హెల్త్ అండ్ అల్లీడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ నిజామాబాద్ బ్రాంచ్ ను, చెన్నై ప్రధాన కార్యాలయ స్టార్ హెల్త్ అండ్ అల్లీడ్ కంపెనీ లిమిటెడ్ ను ప్రతివాదులుగా పేర్కొన్నారు. కమిషన్ నోటీసులు స్వీకరించిన స్టార్ హెల్త్ అధికారులు ఫిర్యాదులు జవాబులు దాఖలు చేస్తూ మృతుడు చంద్రశేఖర్ కరెంట్ మోటారును రిపేర్ చేసే క్రమంలో కరెంట్ షాక్ తగులుతుందని తెలిసి రిపేర్ చేశాడని అందుకు అనుగుణంగా స్టార్ హెల్త్ డాక్టర్ల నివేదించారని తెలిపారు. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఫ్యామిలి ఆక్సిడెంట్ కేర్ ఇన్సూరెన్స్ పాలసీ ప్రకారం 50 లక్షలు ఇవ్వబోమని వారి న్యాయవాది ద్వారా జవాబు దాఖలు.




ఫిర్యాదుదారు పద్మ న్యాయవాది, స్టార్ హెల్త్ తరపున న్యాయవాది సమర్పించిన పత్రాలు వారి వాదనలు విన్న కమిషన్ అధ్యక్షురాలు సువర్ణ జయశ్రీ ఆర్మూర్ పోలీసులు నమోదు చేసిన ప్రాథమిక విచారణ నివేదిక, ఫైనల్ రిపోర్ట్, పోస్ట్ మార్టమ్ నివేదిక, స్టార్ హెల్త్ ఫ్యామిలి ఆక్సిడెంట్ కేర్ఇన్సూరెన్స్ పాలసి ఇతర పత్రాలు, స్టార్ హెల్త్ అందజేసిన పత్రాలు అధ్యయనం చేసిన అనంతరం ఇన్సూరెన్స్ పాలసి ప్రకారం మృతుడు చంద్రశేఖర్ భార్యకు యాభై లక్షల రూపాయల భీమా సొమ్ము అందజేయాలని తీర్పు వెలువరించారు. భీమా సొమ్ము చెల్లించకుండా పద్మను మానసిక వేదనకు గురి చేసినందుకు గాను 5 వేలు, ఖర్చులకు గాను 5 వేలు చెల్లించాలని కమిషన్ తీర్పులో పేర్కొన్నది. తీర్పు వెలువరించిన 45 రోజులలోపు వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ లో 50 లక్షలు డిపాజిట్ చేయాలని తీర్పులో పేర్కొన్నారు.

# ఉచిత భోజనం కోసం భారీ క్యూ..

- ఇది 'మానసిక పేదరికం' అంటూ సోషల్ మీడియాలో వైరల్ పోస్ట్..
- తిరుమలకు మెట్లెక్కి వెళ్లిన 116 ఏళ్ల బామ్మ..! సోషల్ మీడియాలో వైరల్..!
- మానవ మెదడుతో మైండ్ గేమ్స్ ఆడుతున్న ఏఐ..!
- హైదరాబాద్‌లో భారీ మోసం.. కార్ల వ్యాపారం పేరుతో రూ.1.58 కోట్లకు టోపీ..!
- సాయికృష్ణ మృతి కేసులో కీలక మలుపు.. స్టేషన్‌పై కీలక ఆధారాలు లభ్యం..!
- రామ మందిర విరాళాల చోరీ కేసు.. రోజుకు రూ.8 లక్షలు మాయం..?
- యాపిల్ చరిత్రలోనే అత్యంత భారీ బ్యాటరీతో ఐఫోన్ 18..!
- ఉచిత భోజనం కోసం భారీ క్యూ.. ఇది 'మానసిక పేదరికం' అంటూ సోషల్ మీడియాలో వైరల్ పోస్ట్..



బెంగళూరు/జూలై4/(జన సంఘర్షణ)

ఉచితంగా వస్తే ఏదైనా వదులుకోకూడదనే మనస్తత్వం చాలా మందిలో ఉంటుంది. అయితే, ఈ వైఖరిని "మానసిక పేదరికం"గా అభివర్ణిస్తూ బెంగళూరుకు చెందిన ఓ వ్యక్తి పోస్ట్ చేసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది. బెంగళూరులోని ఓ రెస్టారెంట్ మూడు రోజుల పాటు (జూన్ 29 నుంచి జూలై 1 వరకు) ఉచితంగా ఆహారాన్ని అందిస్తున్నట్లు ప్రకటించడంతో, దాని ముందు జనం భారీగా క్యూ కట్టారు. ఈ దృశ్యాన్ని @parallelperspectives అనే ఇన్‌స్టాగ్రామ్ యూజర్ వీడియో తీసి షేర్ చేశారు. ఆలయాల్లో దర్శనం కోసం క్యూ కట్టినట్లుగా ఉన్న ఈ జనాన్ని చూసి ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దాదాపు రెండున్నర గంటల నుంచి మూడు గంటల పాటు ప్రజలు కేవలం ఉచిత ఆహారం కోసమే నిరీక్షించారని, వారిలో ఆర్థికంగా బాగా స్థిరపడిన కుటుంబాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. "భారత్ ఒక విచిత్రమైన దేశం. ఇక్కడి ప్రజలు ఆర్థికంగా పేదలు కాదు, మానసికంగా పేదలు" అని తన పోస్ట్‌కు క్యాప్షన్ జోడించారు. ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్ల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కొందరు ఇది అత్యాశకు, పౌర స్పృహ లేకపోవడానికి నిదర్శనమని విమర్శించారు. చదువుకున్న వారు కూడా ఇలా ప్రవర్తించడం సరికాదన్నారు. మరికొందరు మాత్రం ఇందులో తప్పేమీ లేదని, పరిమిత కాల ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవడం సాధారణమేనని వాదించారు. ఇటలీ, వియత్నాం వంటి దేశాల్లో కూడా ఇలాంటి దృశ్యాలు సర్వసాధారణమని కామెంట్లు చేశారు. ఈ రెస్టారెంట్ ఎప్పుడూ రద్దీగానే ఉంటుందని, ఉచితం కాకపోయినా జనం వస్తారని మరికొందరు అభిప్రాయపడ్డారు. ఈ ఘటనతో భారత్‌లో "ఉచితాల సంస్కృతి", ప్రజల మానసిక స్థితిపై మరోసారి చర్చ మొదలైంది.

# మజ్దూర్ నుంచి సహాయక ఇంజనీర్ వరకు - ఆంజనేయులు విశిష్ట ప్రయాణం

- నందిమల్ల క్యాంప్‌లో ఘనంగా నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమం.

అమరచింత మండలం, వనపర్తి జిల్లా, జూలై 04, (జన సంఘర్షణ):




ఇరిగేషన్ డిపార్ట్మెంట్‌లో విశిష్ట సేవలందించిన ఆంజనేయులు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా నందిమల్ల క్యాంప్‌లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమానికి డిఈ సమిహుల్లా అధ్యక్షత వహించారు. ఆంజనేయులు ఉద్యోగ ప్రయాణం ఒక స్ఫూర్తిదాయక గాథ. సబ్ డివిజన్-1లో మజ్దూర్‌గా చేరి, అదే సబ్ డివిజన్-1లో సహాయక ఇంజనీర్‌గా పదవీ విరమణ పొందడం ఆయన కృషి, పట్టుదల, నిబద్ధతకు నిదర్శనం. సాధారణ స్థాయి ఉద్యోగిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం, క్రమశిక్షణతో, కష్టపడి పనిచేసి, సహచరుల గౌరవాన్ని పొందుతూ, చివరికి ఇంజనీర్ స్థాయికి చేరుకోవడం విశేషం. సేవా కాలంలో ఆయన పెబ్బేరు, గద్వాల్ మండలాల్లో వర్క్ ఇన్స్పెక్టర్‌గా పనిచేసి, నీటి పారుదల పనులలో ప్రజలకు ఉపయోగపడే విధంగా కృషి చేశారు. ఆయన పనితీరు, నిబద్ధతతో తోటి సిబ్బంది మాత్రమే కాకుండా, గ్రామ పెద్దలు, ప్రజలు కూడా ఆయనను ప్రశంసించారు. గతంలో, ఆగస్టు 15, 2023న జిల్లా డిపార్ట్మెంట్‌లో ఉత్తమ ఎంప్లాయ్ అవార్డును అగ్రికల్చర్ మినిస్టర్ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం ఆయన ప్రతిభకు గుర్తింపు. ఈ అవార్డు ఆయన సేవా నిబద్ధతకు, కృషికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమానికి డిఈ నారాయణ, మాజీ డి ఈ గౌరీ శంకర్, యల్ డి సి, జూనియర్ అసిస్టెంట్స్ , ప్రస్తుత వర్క్ ఇన్స్పెక్టర్లు, అవుట్సోర్సింగ్, రిటైర్డ్ సిబ్బందితో పాటు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కుటుంబ సభ్యులు, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రముఖులు హాజరై, ఆంజనేయులు సేవలను కొనియాడారు. "మజ్దూర్‌గా మొదలైన ప్రయాణం, సహాయ ఇంజనీర్‌గా ముగిసిన గౌరవప్రదమైన జీవితం" అని తోటి సిబ్బంది భావోద్వేగంగా పేర్కొన్నారు. ఆయన రిటైర్మెంట్ అనంతరం జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని అందరూ ఆకాంక్షించారు.

# శుభ్రత నిబంధనలు ఉల్లంఘించిన 5 సంస్థలకు జరిమానా

- బోధన్‌లో మున్సిపల్ ఆకస్మిక తనిఖీలు.

బోధన్,/జూలై 4/(జన సంఘర్షణ)




నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, బేకరీల్లో పరిశుభ్రత ప్రమాణాల అమలుపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రముఖ హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, బేకరీలను పరిశీలించిన అధికారులు నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, వంటశాల పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం వంటి అంశాలను తనిఖీ చేశారు. పరిశుభ్రత నిబంధనలు పాటించని 5 వ్యాపార సంస్థలపై జరిమానాలు విధించారు. బావర్చి హోటల్‌కు రూ.1,000 జరిమానా విధించగా, గాయత్రి టిఫిన్ సెంటర్, అరోమా హోటల్, గణేష్ ఇడ్లీ సెంటర్, ఏషియన్ బేకరీలకు ఒక్కొక్కదానికి రూ.500 చొప్పున జరిమానా విధించారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన బిఆర్ఎస్ నాయకుడు ఎంఏ డాక్టర్ అకీమ్

పోతంగల్ జూలై 4/(జన సంఘర్షణ)


పరిశీలిస్తున్న డాక్టర్ ఎంఏ హకీమ్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐర్ ప్రక్రియను బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శుక్రవారం మండల పరిధిలోని జల్లపల్లి ఫారంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని బీఎల్ వోలకు సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల న్నారు. ప్రజలు కూడా అవసరమైన పత్రాలతో వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమీర్,బిఎల్ ,వో లు తదితరులు పాల్గొన్నారు.

# దేశాయిపేట్ గ్రామపంచాయతీ ముందు గ్రామస్తుల నిరసన

- తాగునీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్తుల డిమాండ్....

కామారెడ్డి ప్రతినిధి/జులై 4/(జన సంఘర్షణ)



బాన్సువాడ దేశాయిపేట మండలం లోని గ్రామపంచాయతీలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో గత కొన్ని రోజులుగా తాగునీటి సరఫరా లేక ఇబ్బందులకు గురవు తున్నామని వెంటనే త్రాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు కాలి బిందెలు బకెట్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీలో బోరు మోటర్ చెడిపోయి ఇటు మిషన్ భగీరథ నీరు రాక కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉందని త్రాగడానికి నీరు లేక ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. వార్డ్ మెంబర్, గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకోవడంలేదని కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఈ విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి గీతను గ్రామస్తులు అడగగా తాగునీటి సమస్య పరిష్కరిస్తానని బోరు మోటర్ రిపేర్ చేయించి కాలనీలో తాగునీటిని సరఫరా చేసే విధంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. రెండు రోజులపాటు మిషన్ భగీరథ నీరు సరఫరాకు అంతరాయం ఉందని ప్రజలు గమనించాలని ఆమె సూచించారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి స్నేహపూర్వక పోలీసింగ్కు ప్రాధాన్యత

- బాసర జోన్ 2 డిఐజి భాస్కరన్

నిజామాబాద్ ప్రతినిధి/జూలై 4/(జన సంఘర్షణ)




ప్రజలకు అందుబాటులో ఉండే స్నేహపూర్వక పోలీసింగ్కు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి పోలీసు అధికారి బాధ్యతా యుతంగా విధులు నిర్వహించి పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా పనిచేయాలని బాసర జోన్ 2 డిఐజి భాస్కరన్ పేర్కొన్నారు. బాసర్ జోన్ 2 డిఐజిగా నియమితులైన తర్వాత భాస్కరన్ శనివారం తొలిసారి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేశారు. వారికి పోలీసు గెస్ట్ హౌజ్ వద్ద పోలీసు అధికారులు లాంచనంగా అధికారికంగా స్వాగతం పలికారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం నిజామాబాద్ పోలీసు కమిషనర్ కార్యాలయంలో బాసర జోన్ 2 పరిధిలోని నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, జగిత్యాల జిల్లా స్థాయి అధికారులతో డిఐజి భాస్కరన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేంజ్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించ కుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు, సమర్థవంతమైన పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రేంజ్ పరిధిలోని అన్ని జిల్లాల పోలీసు అధికారులు, యూనిట్ ఇన్చార్జిలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొని తమ జిల్లాలకు సంబంధించిన పనితీరు, నేర నియంత్రణ చర్యలు, ఎదురవుతున్న సమస్యలు, చేపట్టాల్సిన కార్యాచరణపై డీఐజీకి వివరించారు. ఈ సమావేశంలో నిజామాబాద్ జిలా పోలీస్ కమిషనర్సాయిచైతన్య, నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, జగిత్యాల్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డీసీపీ శుభం ప్రకాష్, మూడు జిల్లాల అదనపు ఎస్పీలు, రిజర్వ్ విభాగం అధికారులున్నారు.

# ప్రధమ చికిత్స కూడా చేయని పల్లె దవాఖాన...!

- పల్లె దవాఖానకు పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలి
- డి సీతా లక్ష్మి ఐద్వా భద్రాచలం పట్టణ కార్యదర్శి
- ఐద్వా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పల్లె దవఖాన సమస్యలపై సర్వే

భద్రాచలం/జులై 4/(జన సంఘర్షణ)



భద్రాచలం పట్టణంలోని అశోక్ నగర్ కాలనీ పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ పేరుతో ప్రభుత్వ నిర్వహిస్తున్న పల్లె దవఖానకు కనీసం ప్రధమ చికిత్స చేసే సిబ్బంది కూడా లేకపోవడంతో పల్లె దవఖాన అలంకారప్రాయంగా మిగిలిపోతుందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం భద్రాచలం పట్టణ కార్యదర్శి డి సీత లక్ష్మి ఆరోపించారు. శుక్రవారం ఐద్వా డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణ వ్యాప్తంగా ఉన్న పల్లె దవాఖాన సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా బీ సీతాలక్ష్మి మాట్లాడుతూ సుమారు 8000 మంది ప్రజలకు అందుబాటులో ఉన్న అశోక్ నగర్ పల్లె దవఖాన సెంటర్ కి ఎం.ఎల్ హెచ్ పి పోస్టు గత రెండు సంవత్సరాలగా ఖాళీగా ఉందని అన్నారు.ఇలా ఉంటే పల్లె దవాఖానకు ఉండవలసిన ఫస్ట్ ఏఎన్ఎం సైతం ఖాళీగా ఉండటంతో పేదలకు కనీస వైద్య సౌకర్యం కూడా లేకుండా పోతుందని అన్నారు. ప్రభుత్వం నుండి కావలసిన మందులు అందుబాటులో ఉన్నప్పటికీ పేదలకు అందించేందుకు సిబ్బంది లేక నిరుపయోగంగా మారిపోతున్నాయని సితాలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర కేసులకు ప్రథమ చికిత్స చేసి పెద్ద ఆసుపత్రికి తరలించాల్సిన పల్లె దవాఖానకు రెండు సంవత్సరాలుగా సిబ్బంది కేటాయించకపోవడం దుర్మార్గమని అన్నారు. కేవలం ద్వితీయ ఏఎన్ఎం 14 వ వార్డు ఆశా కార్యకర్త సమక్షంలోనే ఇంత పెద్ద పల్లె దవఖాన నిర్వహించబడుతుందని అన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఫీల్డ్ విధుల్లో ఉండాల్సిన సెకండ్ ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పల్లె తవఖాన సేవలు ఎలా నిర్వహిస్తారని శీతాలక్ష్మి ప్రశ్నించారు. వర్షాలు ప్రారంభమైన నేపథ్యంలో అశోక్ నగర్ పల్లె దవఖానకు పూర్తిస్థాయి సిబ్బందిని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఐద్వా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యా వైద్యంపై సమగ్ర సర్వేలు నిర్వహిస్తున్నామని ఈ సర్వేలో వచ్చిన సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సీతాలక్ష్మి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సీనియర్ నాయకురాలు నాదెండ్ల లీలావతి జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి ఉస్తేల జ్యోతి డివైఎఫ్ఐ నాయకులు దారిశెట్టి సతీష్ బాబు సంద్ర భూపేంద్ర సిఐటియు నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## లైసెన్స్ సర్వేయర్ బంగారయ్య అకాల మరణం బాధాకరం: విక్రమ్ వర్మ

**-బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్**



**భద్రాద్రి/ కొత్తగూడెం:**
నాగర్కర్నూల్ జిల్లాకు చెందిన లైసెన్స్ సర్వేయర్ బంగారయ్య గుండెపోటుతో అకాల మరణం చెందడం అత్యంత విషాదకరమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లైసెన్స్ సర్వేయర్ల సంఘం అధ్యక్షుడు జి. విక్రమ్ వర్మ అన్నారు. బంగారయ్య మృతి పట్ల జిల్లా సంఘం తరఫున ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా విక్రమ్ వర్మ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా లైసెన్స్ సర్వేయర్లు ఉద్యోగ భద్రత, నెలవారీ వేతనం లేక తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడిలో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ పోషణ భారంతో అనేక మంది సర్వేయర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి విషాద సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.మరణించిన బంగారయ్య కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించడంతో పాటు, కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలోని అన్ని లైసెన్స్ సర్వేయర్లకు నెలవారీ గౌరవ వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, లైసెన్స్ సర్వేయర్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్, జిల్లా కార్యదర్శి భూక్య నాగేశ్వరావు రాథోడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి, ఉపాధ్యక్షుడు లక్ష్మణావు, సురేష్, ట్రెజరర్ కబీర్దాస్, న్యాయ సలహాదారు హథీరామ్, కాళీప్రసాద్, సారయ్య, లావణ్య, సౌజన్య, లక్ష్మి, పల్లవి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఆర్ట్ పోటీలో మెడల్ సాధించిన సంపెట సాకేత్



**హనుమకొండ :**
వరంగల్ లోని ఎస్ఆర్ ప్రైమ్ కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, బట్టు పల్లిలో 8వ తరగతి చదువుతున్న సంపెట సాకేత్ అంతర్జాతీయ స్థాయి రంగోత్సవ్ సెలబ్రేషన్ నిర్వహించిన కలరింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చి B+ గ్రేడ్తో సర్టిఫికేట్ ఆఫ్ అచీవ్మెంట్ అందుకున్నాడు. అతని ప్రతిభను గుర్తించిన రంగోత్సవ్ సెలబ్రేషన్ సంస్థ, సాకేత్ను జాతీయ మరియు అంతర్జాతీయ ఆర్ట్ పోటీలలో మెడల్ సాధించిన సందర్భంగా అభినందన లేఖ ద్వారా తెలిపింది. సాకేత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు సాకేత్ను అభినందిస్తూ, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## హెచ్ఆర్పీఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా జినుకల నవనీత్





**హనుమకొండ :**
హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ అండ్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ (హెచ్ఆర్పీఏసీ) వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా జినుకల నవనీత్ నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గొట్టిముక్కల మాధవ చారి నియామక పత్రాన్ని అందజేశారు.అదే సందర్భంగా వరంగల్ జిల్లా కార్యదర్శిగా చంద్రమౌ ళి, ములుగు జిల్లా అధ్యక్షుడిగా నీరటి రాజును కూడా నియమించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వారికి సంస్థ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నవనీత్ మాట్లాడుతూ, సంస్థ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తామని తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ, ప్రజల్లో హక్కులపై అవగాహన కల్పించడం, సంక్షేమ కార్యక్రమాలను గ్రామీణ స్థాయి వరకు విస్తరించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.వ్యవస్థాపక అధ్యక్షుడు గొట్టిముక్కల మాధవ చారి మాట్లాడుతూ, నూతన బాధ్యులు సంస్థ ఆశయాలకు అనుగుణంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## రైతులకు కపాస్ క్రాంతి పత్తి విత్తనాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల్ :**
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గద్వాల డివిజన్కు చెందిన రైతులకు కపాస్ క్రాంతి పత్తి విత్తనాల ప్యాకెట్లను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు నాణ్యమైన విత్తనాలను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ నాగేష్, మాజీ సర్పంచులు వాసు, విజమ్ భాస్కర్ రెడ్డి, నాయకులు వెంకటన్న, మహేశ్వర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన రాగిడి లక్ష్మారెడ్డి

**-ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఓటరు జాబితా సవరణ చేపట్టాలని అధికారులకు సూచన**





**పీర్జాదిగూడ :**
ప్రత్యేక సంక్షిప్త ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి అధికారులను కోరారు. మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ఆయన శనివారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పీర్జాదిగూడ, మేడిపల్లి, బోడుప్పల్, చెంగిచర్ల డివిజన్లలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ మేయర్లు జక్క వెంకట్ రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, బీఎల్ఏలతో కలిసి ఫారాల పంపిణీ, దరఖాస్తుల స్వీకరణ, ఓటర్లకు అందుతున్న సహాయం, బీఎల్ఏల పనితీరును పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న ఆయన, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు బూత్లలో నమోదవడం, చిరునామా మార్పులు, మొబైల్ నంబర్లు అనుసంధానం కాకపోవడం, వృద్ధులు, మహిళలు, నిరక్షరాస్యులు ఫారాలు నింపడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న అంశాలను బోడుప్పల్ డిప్యూటీ కమిషనర్ శైలజ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి, తగిన సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. దీనిపై స్పందించిన డిప్యూటీ కమిషనర్ శైలజ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం బోడుప్పల్లో నిర్వహించిన బీఎల్ఏల సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రతి అర్హుడి ఓటు జాబితాలో నమోదు అయ్యేలా అత్యంత బాధ్యతతో పనిచేయాలని బీఎల్ఏలకు సూచించారు. ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ, ఫారాలు నింపడంలో అవసరమైన సహాయాన్ని అందించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.అధికారులు,బీఎల్ఏలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తే ప్రత్యేక సంక్షిప్త ఓటరు జాబితా సవరణ కార్యక్రమం విజయవంతమవుతుందని రాగిడి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్, ప్రభు, కొత్త రవి గౌడ్, మీసాల కృష్ణ, చక్రపాణి గౌడ్, కాటేపల్లి రామచంద్రారెడ్డి, బండారం శ్రీధర్ గౌడ్, అలీం, బండారి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జి-రామ్జీ చట్టాన్ని రద్దు చేయాలి

**-రైతు డిస్కం ప్రతిపాదనను విరమించుకోవాలి: బుర్రి ప్రసాద్**



**హనుమకొండ :**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జి-రామ్జీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతు డిస్కం ఏర్పాటు ప్రతిపాదనను విరమించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్ డిమాండ్ చేశారు.హనుమకొండ రామ్నగర్లోని సుందరయ్య భవన్లో శనివారం సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల జిల్లా సదస్సు సారంపల్లి వాసుదేవరెడ్డి, టీ. ఉప్పలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొన్న బుర్రి ప్రసాద్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచి కేంద్ర ప్రభుత్వం జి-రామ్జీ పథకాన్ని తీసుకువచ్చిందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకంలో పనిదినాలు పెంచుతున్నామని చెబుతూ, కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించడం సరికాదన్నారు. విత్తన చట్టం, ఇతర వ్యవసాయ విధానాలు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉన్నాయని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్రం విఫలమైందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న దేశవ్యాప్తంగా 'జైల్ భరో' కార్యక్రమం చేపడతామని ఆయన ప్రకటించారు.సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం. చుక్కయ్య మాట్లాడుతూ, రైతు డిస్కం ఏర్పాటు ద్వారా వ్యవసాయ విద్యుత్కు మీటర్లు అమర్చే అవకాశం ఉందని, తద్వారా విద్యుత్ చార్జీలు పెరగడంతో పాటు విద్యుత్ రంగం ప్రైవేటీకరణకు దారితీసే ప్రమాదం ఉందని అన్నారు.కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే జూలై 10న ఎస్సీ కార్యాలయాల ఎదుట నిర్వహించే ధర్నాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోర్టు ఉత్తర్వులు అమలు కావడం లేదంటూ వృద్ధుడి ఆవేదన

**-కమలాపూర్ పోలీసులపై ఆరోపణలు..**

**-ఉన్నతాధికారుల జోక్యం కోరిన బాధితుడు**



**హనుమకొండ :**
హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం అంబాల గ్రామానికి చెందిన 86 ఏళ్ల సీనియర్ సిటిజన్ చందసాని లక్ష్మీనారాయణ తన పట్టా భూమికి సంబంధించిన కోర్టు ఉత్తర్వులు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కమలాపూర్ పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ జిల్లా పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.బాధితుడి కథనం ప్రకారం, తన పట్టా భూమికి సంబంధించి సివిల్ కోర్టు ఐ.ఏ. నెం.172/2025లో ఇంజంక్షన్తో పాటు పోలీసు రక్షణ కల్పించాలని ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఆ ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ, బోళ్ళ సందీప్తో పాటు మరికొందరు ఎలాంటి హక్కులు లేకుండానే ట్రాక్టర్లతో భూమిలోకి ప్రవేశించి వరుసగా రెండు రోజుల పాటు భూమిని దున్నడంతో పాటు హద్దురాళ్లను ధ్వంసం చేసి ఆస్తి నష్టం కలిగించారని ఆయన ఆరోపించారు.ఈ ఘటనపై కమలాపూర్ పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ, స్థానిక ఎస్హెచ్ఓతో పాటు పోలీసు సిబ్బంది ఎలాంటి క్రిమినల్ చర్యలు తీసుకోలేదని, ఫిర్యాదు స్వీకరించినట్లు రశీదు కూడా ఇవ్వలేదని బాధితుడు తెలిపారు. కోర్టు ఆదేశాలను అమలు చేయాల్సిన పోలీసులు వాటిని పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని, అక్రమంగా భూమిలోకి ప్రవేశించిన వారిపట్ల చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.కోర్టు ఉత్తర్వులను వెంటనే అమలు చేయించి, తన భూమికి రక్షణ కల్పించడంతో పాటు ఘటనకు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు జిల్లా పోలీసు ఉన్నతాధికారులను కోరారు. వృద్ధుడైన తనకు న్యాయం జరిగేలా అధికారులు తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

## 20 ఏళ్ల ప్రజా ప్రస్థానం పూర్తి చేసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**-మాజీ ప్రజాప్రతినిధులు,నాయకుల ఘన సన్మానం..**

**-సేవలను కొనియాడిన అభిమానులు**



**గద్వాల్ :**
గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రజా జీవితంలో 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.2006లో గద్వాల మండల జడ్పీటీసీ సభ్యుడిగా ప్రజా జీవితాన్ని ప్రారంభించిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అనంతరం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జడ్పీ చైర్మన్గా సేవలందించి, ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ రెండుసార్లు గద్వాల ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రెండు దశాబ్దాలుగా ప్రజాసేవలో కొనసాగుతూ నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేస్తున్న ఆయన సేవలను ఈ సందర్భంగా పలువురు నాయకులు కొనియాడారు.ఈ సందర్భంగా మాజీ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. రాజకీయ జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ కౌన్సిలర్ మురళి, సర్పంచ్ డి.ఆర్. విజయ్, నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, కురుమన్న, పూడూర్ చిన్నయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony, Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi.
RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co